జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 274 విశాఖపట్నం ఆదివారం 20 జూన్ 2021 8 పేజీలు వెల : 5.00

# విశ్వక్రీడలపై కరోనా ప్రభావం




కరోనా మహమ్మారి జపాన్‌లో విజృంభిస్తోంది. కొవిడ్ కారణంగా ఆదేశంలో జూన్ 20 వరకు ఆంక్షలు విధించారు. కరోనా వ్యాక్సినేషన్ కూడా చాలా ఆలస్యంగా మొదలుపెట్టడంతో ఇప్పటి వరకు తక్కువమందికే వ్యాక్సిన్ వేశారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో 'టోక్యో ఒలింపిక్స్' వచ్చే నెలలో ప్రారంభం అవుతాయా లేదా అనేది సందేహంగా మారింది. గతేడాది జరగాల్సిన విశ్వ క్రీడలు కరోనా కారణంగా ఈ ఏడాది వాయిదా పడ్డాయి. షెడ్యూల్ ప్రకారం జూలై 23 నుంచి ఆగస్టు 8వ తేదీ వరకు ఒలింపిక్స్ టోక్యో వేదికగా జరగాల్సి ఉంది. అయితే ఒలింపిక్స్ నిర్వహణపై తుది నిర్ణయం జూన్ చివరి వారంలోనే తీసుకునే అవకాశం ఉందని ఐవోసీ సీనియర్ సభ్యుడు రిచర్డ్ పౌండ్ చెప్పాడు. ఒలింపిక్స్‌ను రద్దు చేయాలని ఆతిథ్య నగర ప్రజలు కోరుతున్నా.. ప్రభుత్వం మాత్రం విశ్వక్రీడలను ఎలాగైనా నిర్వహించాలనే పట్టుదలతో ఉంది. మెగా ఈవెంట్‌ను రద్దు చేయాలని ప్రముఖ జపాన్ దినపత్రిక అసహి శింబున్ డిమాండ్ చేస్తోంది. విశ్వక్రీడలను నిర్వహించొద్దంటూ అక్కడి ప్రజలతో పాటు డాక్టర్లు కూడా నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఒలింపిక్ గేమ్స్ వద్దు అంటూ దేశంలోని 80 శాతం ప్రజలు కోరుకుంటున్నారని ఇటీవల వార్తలు కూడా వచ్చాయి. కొవిడ్-19 మహమ్మారి వల్ల ప్రపంచానికి విశ్వక్రీడలను ప్రత్యక్షంగా చూసే అవకాశం లేకుండా పోయింది. విదేశీయులను జపాన్‌లోకి అనుమతించకూడదని ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. పూర్తిగా బయో సెక్యూర్ బబుల్‌లో క్రీడలు నిర్వహించినా.. వైరస్ దరిచేరదనే నమ్మకం లేకపోవడంతో నిర్వాహకుల్లోనూ ఒకింత ఆందోళన కనిపిస్తున్నది. వైరస్ ముప్పు పొంచిఉండే ప్రమాదం ఉండటంతో ఒలింపిక్స్ వంటి మెగా టోర్నీలో చాలా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. కరోనా కారణంగా ఈ ఏడాది టోక్యో ఒలింపిక్స్, పారాలింపిక్స్ రద్దయితే జపాన్ 17 బిలియన్ డాలర్లు (దాదాపు రూ. 12.36 లక్షల కోట్లు) నష్టపోతుందని ఓ పరిశోధనలో వెల్లడైంది. విశ్వక్రీడలు జరుగకపోతే జపాన్ ప్రభుత్వానికి భారీ నష్టం వాటిల్లుతుందంటూ నొమూరా రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తేల్చిందని క్యోడో న్యూస్ వెల్లడించింది. క్రీడల నిర్వహణ కోసం అంచనా వ్యయం సుమారు రూ. 18.28 లక్షల కోట్లుగా లెక్కిస్తున్నారు. ఒకవేళ ఒలింపిక్స్ రద్దయితే ఐవోసీ కూడా భారీగా నష్టపోవాల్సి ఉంటుంది. దీంతో ఎట్టి పరిస్థితుల్లోనూ ఒలింపిక్స్‌ను నిర్వహించాలని జపాన్ ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తోంది. జపాన్ ప్రధాని యోషిహైడ్ సుగా సైతం గేమ్స్ నిర్వహించేందుకు ఆసక్తికనబరుస్తున్నారు. ఈవెంట్ నిర్వహిస్తే భారీగా ఆదాయం సమకూరుతుందని, ఆర్థిక వ్యవస్థ గాడిన పడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఒలింపిక్ క్రీడలు కచ్చితంగా ప్రారంభమవుతాయని టోక్యో 2020 అధ్యక్షుడు సీకో హషిమోటో ధీమా వ్యక్తం చేశారు. ప్రజల నుంచి వ్యతిరేకత పెరుగుతున్నా, నిర్వాహకులు మాత్రం క్రీడలను నిర్వహించాలన్న పట్టుదలతోనే ఉన్నారు. టీకా ప్రక్రియను జెట్ స్పీడ్‌లో నిర్వహిస్తోంది. టీకా కేంద్రాలను పెంచింది. అలాగే ముందుగా 65 ఏళ్ల దాటిన వారికి టీకాలు అందిస్తోంది. జులై 23న ఒలింపిక్స్ మొదలవుతాయి. ఆ లోపు 65 ఏళు పైబడిన వాళ్లకు టీకాలు ఇచ్చేందుకు సైన్యానికి చెందిన వైద్య సిబ్బంది సాయం కూడా తీసుకుంటోంది ప్రభుత్వం. వచ్చే మూడు నెలలలో అందరికీ టీకా అందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఒలింపిక్స్‌కు ఆతిథ్యమిస్తున్న టోక్యో నగరంలో రోజుకు పది వేల మందికి, ఒసాకాలో (మిగతా 2లో..)



## తిరుమలను గ్రీన్ జోన్‌గా ప్రకటిస్తున్నాం..

### ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తాం: వైవీ సుబ్బారెడ్డి

తిరుమల,జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: తిరుమలను గ్రీన్ జోన్‌గా ప్రకటిస్తున్నామని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాలకమండలి తీసుకున్న నిర్ణయాలను చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెప్టెంబర్ నెలలోపు టీటీడీలోని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయడానికి కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. తిరుమలలోని అనధికారిక దుకాణాలను వారం రోజుల్లో తొలగిస్తామన్నారు. చిన్నపిల్లల ఆస్పత్రికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 13 ప్రాంతాల్లోటీటీడీ కల్యాణ మండపాలను నిర్మిస్తామని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఇక తిరుమలను గ్రీన్ జోన్‌గా ప్రకటిస్తున్నామని చెప్పిన ఆయన.. రాష్ట్ర ప్రభుత్వం తిరుమలకు 100 ఎలక్ట్రిక్ బస్సులను కేటాయించిందని, భవిష్యత్తులో తిరుమలకు కేవలం ఎలక్ట్రిక్ బస్సులను మాత్రమే నడుపుతామని పేర్కొన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా వచ్చిన నిధులను ఆలయాల నిర్మాణానికి వెచ్చిస్తామని టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లోని ఎస్సీ, ఎస్టీ మత్స్యకార కాలనీల్లో రాబోయే ఏడాది కాలంలో 500 ఆలయాలను నిర్మిస్తామని చెప్పారు. ధర్మప్రచారంలో భాగంగా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఆలయాలను నిర్మిస్తున్నామన్నారు. జమ్మూలో 62 ఎకరాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మిస్తున్నామని, 18 నెలల్లో నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. త్వరలోనే ముంబై, వారణాసిలో కూడా ఆలయాల నిర్మాణం చేపడతామని చెప్పారు. గుడికో గోమాత కార్యక్రమం ద్వారా దేశ వ్యాప్తంగా 100 ఆలయాలకు గోవులను అందించామని చెప్పారు. వరాహస్వామి ఆలయానికి బంగారు తాపడం, వాకిలికి వెండి తాపడం (మిగతా 2లో..)

## స్విస్ బ్యాంకుల్లో 20 వేల కోట్ల నల్లధనం

### ఖండించిన కేంద్ర ఆర్థికమంత్రిత్వశాఖ



న్యూఢిల్లీ,జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: స్విస్ బ్యాంకుల్లో భారతీయులు దాచిన నల్లధనం గత ఏడాది సుమారు 20 వేల కోట్లకు పెరిగినట్లు వచ్చిన వార్తలను కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ ఖండించింది. భారతీయులు స్విస్ బ్యాంకుల్లో గత 13 ఏళ్లతో పోలిస్తే రికార్డు స్థాయిలో డిపాజిట్లు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఆ ఆరోపణలను కూడా కేంద్రం ఖండించింది. 2019లో 6625 కోట్లుగా ఉన్న భారతీయుల నిధులు.. గత ఏడాది అమాంతంగా 20 వేల కోట్లకు చేరినట్లు ఓ మీడియా కథనం పేర్కొన్నది. ఆ వార్తను కేంద్ర ఆర్థిక మంత్రి కార్యాలయం ఖండించింది. స్విస్ నేషనల్ బ్యాంక్‌కు వివిధ స్విస్ బ్యాంకులు సమర్పించిన మొత్తం ఫిగర్‌ను తప్పుగా చిత్రీకరించినట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. అది కేవలం స్విట్జర్లాండ్‌లో దాచుకున్న భారతీయుల సొమ్ము కాదు అన్నది. 2019 నుంచి స్విస్ బ్యాంకుల్లో డిపాజిట్లు తగ్గినట్లు కేంద్ర ఆర్థిక శాఖ చెప్పింది. అయితే స్విస్ బ్యాంకుల నుంచి భారతీయ కస్టమర్ల వివరాలను సేకరిస్తున్నట్లు ఆర్థిక మంత్రిత్వశాఖ కార్యాలయం పేర్కొన్నది. డిపాజిట్లు సగం తగ్గినట్లు చెప్పిన ప్రభుత్వం.. ఎంత అమౌంట్ అన్న విషయాన్ని స్పష్టం చేయలేదు.



## దేశంలో విరుచుకుపడనున్న థర్డ్‌వేవ్: ఎయిమ్స్ చీఫ్

న్యూఢిల్లీ,జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో కరోనా సెకండ్ వేవ్ ఇప్పుడిప్పుడే తగ్గుముఖం పడుతున్నది. మొదటి వేవ్‌తో పోల్చితే రెండో వేవ్ తీవ్ర ప్రభావం చూపింది. ఈ నేపథ్యంలో భారత్‌లో థర్డ్‌వేవ్ వ్యాపించడం అనివార్యమని ఎయిమ్స్ డైరెక్టర్ డాక్టర్ రణ్‌దీప్ గులేరియా అభిప్రాయపడ్డారు. ఇవాళ ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 6 నుంచి 8 వారాల్లో కొవిడ్ మూడో వేవ్ విరుచుకుపడే అవకాశం ఉందని చెప్పారు. అన్‌లాక్ కారణంగా ప్రజలు కొవిడ్ నిబంధనలు పాటించడం లేదని, దాంతో వైరస్ రూపాంతరం చెందుతూ ఉంటుందని ఆయన తెలిపారు. కొవిడ్ హాట్‌స్పాట్లలో తగిన నిఘా ఉంచడం అవసరమని చెప్పారు. దేశంలో ఉన్న జనాభాకు టీకాలు అందించడం, కొవిషీల్డ్ వ్యాక్సిన్ డోస్‌కు, డోస్‌కు మధ్య అంతరం తగ్గించడం సవాల్‌గా మారిందని ఆయన పేర్కొన్నారు. కరోనా మొదటి, రెండో వేవ్‌ల నుంచి ఏం నేర్చుకున్నామో గుర్తు చేసుకోవాలన్నారు. (మిగతా 2లో..)

## ఏపీ ఎంసెట్ షెడ్యూల్ ప్రకటన



అమరావతి,జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ విద్యాశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ శనివారం ఏపీ ఎంసెట్ షెడ్యూల్‌ను ప్రకటించారు. ఆగస్టు 19 నుంచి 25 వరకు ఎంసెట్ నిర్వహించనున్నట్లు మంత్రి సురేష్ తెలిపారు. ఈ నెల 24న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. జూలై 25 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.



## లోకేష్ శవరాజకీయాలు చేస్తున్నాడు: మంత్రి సుచరిత

గుంటూరు,జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: నారా లోకేష్ శవరాజకీయాలు చేస్తున్నాడని, వ్యక్తిగత కారణాలతోనే కర్నూలు ఘటన జరిగిందని ప్రజలే చెప్తున్నారని హోం మంత్రి సుచరిత అన్నారు. ఆమె శనివారం మీడియాతో మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో 30కి పైగా రాజకీయ హత్యలు జరిగాయని, అప్పుడు ఏ రాజ్యాంగం నడిచిందో చంద్రబాబు, లోకేష్ చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. టీడీపీ నేతలు ప్రజల విశ్వాసం కోల్పోయారని మంత్రి సుచరిత మండిపడ్డారు.

PAY BACK TO SOCIETY
SNEHA CLUB
స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్
SNEHA MACS
గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna
Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676
H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# మా హయాంలో అవినీతికి తావు లేదు

నందిగామజూన్19(ప్రజాపాలన:స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నగరపంచాయతీ ,రెవె న్యూ తదితర శాఖల అధికారులు, కౌన్సిల్ సభ్యు ల తో శుక్రవారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా"జగన్ మోహన్ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మో హన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో కానీ, నియోజకవర్గం లో కానీ ఎటువంటి అవినీతికి ఆస్కారం లేద న్నారు ,గత ప్రభుత్వ పాలన అవినీతికి చిరునామాగా నిలి చిందని ఆ మాదిరిగా కాకుండా అవినీతి రహిత పా లన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నా మని ఆయన పేర్కొన్నారు.నందిగామ పట్టణంతో పా టు నియోజకవర్గంలో అవినీతి రహిత పాలన అందిం చేందుకు అవసరమైన అన్నిచర్యలు తీసుకుం టున్నా మని అయన పేర్కొన్నారు ,లంచాలు –మాముళ్ల రూ పంలో ఎవరైనా అవినీతికి పాల్పడితే అవి నీతి నిరో ధక శాఖ అధికారుల కుసమాచారం అందించాలన్నారు ,ముఖ్యంగా తాను ,నగర పంచాయితీ చైర్మన్ ,కమిషనర్ ,ఆయా శాఖల అధికారులు పేరుతో ఎవరైనా వ సూళ్లకు పాల్పడితే నిర్మొహమాటంగా అవినీతి నిరోధ క శాఖ జిల్లా ఎస్పీ ,డి.ఎస్.పి 9440446181 లకు ఫి ర్యాదు చేయాలని కోరారు ,అధికారులు కూడా తమ కార్యాలయాల వద్ద అవినీతి నిరోధక శాఖ అధికారు ల ఫోన్ నెంబర్లతో కూడిన బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు అవినీతిని తుదముట్టించేందు కుతాము చేస్తున్న కృషికి పట్టణ ప్రజలు కూడా తమ వంతుగా సహకరించాలని డా"జగన్ మోహన్ రావు విజ్ఞప్తి చే శారు ,అధికారులు–ప్రజాప్రతినిధులు పేర్లు చెప్పి దం దాలకు పాల్పడుతున్న వారిని గుర్తిస్తున్నామని అటు వంటి వారిపై చర్యలు తప్పవని తెలిపారు ఈ సమా వేశంలో నగర పంచాయతీ చైర్ పర్సన్ ,వైస్ చైర్ పర్స న్ ,పార్టీ పట్టణ కన్వీనర్ ,నగర పంచాయతీ కమిషన ర్ ,టౌన్ ప్లానింగ్ అధికారి ,ఏఈ ,శానిటరీ ఇన్స్పెక్టర్ ,కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నా రు



## నారా లోకేష్ శవరాజకీయాలు

### మానుకోవాలి:ప్రభు త్వ విప్ సామినేని ఉదయభాను

#### కర్నూలు ఘటనను రాజకీయం చేయడం సరైనది కాదు



జగ్గయ్యపేటజూన్19(ప్రజాపాలన:నారా లోకేష్ శవరా జకీయాలు మానుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభు త్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉ దయభాను హితవు పలికారు. శనివారం జగ్గయ్య పేట పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యక్తిగత కారణాలతో జరిగిన కర్నూలు ఘటనను నా రా లోకేష్ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. తె లుగుదేశం ప్రభుత్వ హయాంలో 30కి పైగా రాజకీయ హత్యలు జరిగాయని, అప్పుడు ఏ రాజ్యాంగం నడి చిందో చంద్రబాబు, లోకేష్ చెప్పాలని సూటిగా ప్రశ్నిం చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోకి సీబీఐ రాకూడదని చ ట్టం తెచ్చిన వ్యక్తి చంద్రబాబు అని అన్నారు. గ్రామా ల్లో జరిగిన ఘటనలను ప్రభుత్వం పై ఆపాదించడం సరైన పద్ధతి కాదన్నారు. తెలుగుదేశం పార్టీ నేతలపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని ఆయన అన్నారు.


## జగ్గయ్యపేట కోవిడ్ కేర్ సెంటర్ కు దాతల విరాళాలు



జగ్గయ్యపేటజూన్19(ప్రజాపాలన: పట్టణంలోని బా లికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 100 పడకలతో ఏర్పాటు చేసిన కోవిడ్ కేర్ సెంటర్ కు దా తలు విరాళాలు అందజేస్తున్నారు. శనివారం పట్టణం లోని మున్సిపల్ ఇండోర్ స్టేడియం లో కోవిడ్ బాధితులకు చికిత్స నిమిత్తం రూ. 23,10 0 /– వేల నగదు ను రాష్ట్ర ప్రభుత్వ విప్,జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభానుకి అందజే శారు.

## నిత్యాన్నదానమునకు గోపినేనిపాలెం వాస్తవ్యు లు


### పొన్నం వెంకటేశ్వర్లు రూ.100116 బహుకరణ



జగ్గయ్యపేట19జూన్(ప్రజాపాలన)జగ్గయ్యపేట మం డలం తిరుమలగిరి గ్రామములో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానము నందు జరుగు చున్న నిత్యాన్నదానమునకు గోపినేనిపాలెం వాస్తవ్యు లు పొన్నం వెంకటేశ్వర్లు రూ.100116/–లు మరియు జగ్గయ్యపేట వాస్తవ్యులు దంతాల శ్రీనివాసరావు,దం తాల పిచ్చయ్య జ్ఞాపకార్థం రూ.10116/–లు విరాళ ముగా అందజేశారు, వారికి శ్రీ స్వామి వారి ప్రసాద ములు అందజేసిన ఆలయ సహాయకమిషనర్ మ రి యు కార్యనిర్వహణాధికారి ఎన్ ఎస్ చక్రధరావు.

## అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

జగ్గయ్యపేట19జూన్(ప్రజాపాలన) జగ్గయ్యపేట మం డల తాసిల్దార్ వారికి రాబడిన సమాచారం మేరకు పాత గురుకుల పాఠశాల లో అక్రమంగా నిల్వ ఉంచి న 5 క్వింటల్ రేషన్ బియ్యం పట్టుకుని కేసు నమో దు చేసిన జగ్గయ్యపేట తాసిల్దార్ రామకృష్ణ.



## ప్రతి పౌరుడు సమాజసేవకు అంకితం

### కావాలి:ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి పిలుపు



కందుకూరు,జూన్19(ప్రజాపాలన ప్రతినిధి):నేను సైతం సమాజ సేవకు అంకితం కావాలి అన్న ఆలోచన ప్రతి వ్యక్తి లో రావాలని కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర రెడ్డి అన్నారు.కరోనా మహమ్మారి వంటి పరిస్థితులను అధిగమించి ఆకలితో ఉన్నవారికి ప్రతిరోజు ఆహార పదార్థాలు అందిస్తూ ఉత్తమ సేవలందించిన అఖిల భారత యువజన సమాఖ్య నాయకులను ఆయన అభినందించి ప్రశంసా పత్రం అందజేశారు .శనివారం స్థానిక జనార్దన స్వామి కళ్యాణ మండపం లో కరోనా సమయంలో ప్రజలకు సేవలందించిన వివిధ స్వచ్ఛంద సంస్థలకు చెందిన నాయకులను ఆయన అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భయంకరమైన కరోనా ను లెక్కచేయకుండా ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో ఆహారం అందించి ప్రజల ఆకలి తీర్చిన యువకులు అభినందనీయులని అన్నారు. అనేకమంది దాతలు సహకరించి అన్న దానం చేసే వ్యక్తులను ప్రోత్సహించడం మంచి సంప్రదాయం అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై ఆనందమోహన్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు కే హరి బాబు, బి. చంద్ర మోహన్, ఉపాధ్యక్షుడు ఎదుంబాకుల రమణ, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి మాణికంఠ , ఏఐవైఎఫ్ సభ్యులు కృష్ణ, గోపి, వెంకట్రావు,కె. రవి, ఆముదాలపల్లి వెంకటేశ్వర్లు, పి అనిల్ పాల్గొన్నారు.

## కరోనా మృతుల వివరాలు బహిర్గతం

### చేయాలి:సిపిఐ జూనెబోయిన శ్రీనివాసరావు



జగ్గయ్యపేట19జూన్(ప్రజాపాలన)ప్రపంచ దేశాలను కరోనా మహమ్మారి కబళించి మరణమృదంగా చేస్తుం ది.భారత దేశంలోను,రాష్ట్రంలోను మార్చి 2020 న కరోనా మహమ్మా రి ఎందరో గురావటమే కాకుండా కరోనాతోను మరియు కరోనా మహమ్మారి భయంతో సైతం కొంత మంది ప్రాణాలను సైతం కోల్పోవటంతో వారి పిల్లలు సైతం అనాధలైన ఘటనలున్నాయి.ప్రభుత్వం తండ్రి,తల్లి కరోనా తో మరణించిన వారి పి ల్లలు అనాధలుగా మారుతున్న వారికి ఆర్థిక తోడ్పా టు ఇవ్వడం ఆహ్వానించదగ్గ విషయమే అని సిపిఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివా సరావు పత్రికా ముఖంగా అన్నారు.జగ్గయ్యపేట ప్రాం తంలో మార్చి 2020 నుండి కరోనాతోను మరియు క రోనా భయంతో మృతి చెందిన తండ్రి గాని లేక తల్లి గాని లేక ఇద్దరు మృతి చెంది అనాధలుగా మారిన పి ల్లలు వారి జాబితాను జగ్గయ్యపేట మున్సిపాలిటీ మరియు పంచాయతీ లలో మరియు సచివాలయా లలో బహిర్గతం చేసి వారి పిల్లలకు ప్రభుత్వ ఆర్థిక స హాయాన్ని అందించాలని సిపిఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు అన్నారు.మా ర్చి 2020 నుండి నేటి వరకు కరోనా తో గాని లేక కరోనా భయంతో మరణించిన తండ్రి గాని,తల్లి గాని వారి పి ల్లలను సైతం సచివాలయం వద్ద బహిర్గతం చేయాలని ,కరోనాతోను మరియు కరోనా భయంతో ఈ కాలంలో మరణించిన పిల్లలైన 0 నుండి 18 సంవత్సరాలలో పు పిల్లలందరికి ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని అందిం చాలని సిపిఐ జగ్గయ్యపేట పట్టణ కార్యదర్శి జూనె బోయిన శ్రీనివాసరావు స్థానిక ప్రభుత్వ యంత్రాంగా న్ని పత్రికా ముఖంగా డిమాండ్ చేసారు.

## కరోనా తో మృతిచెందిన కుటుంబాలను

### ఆదుకోవాలి:జిల్లా తేదేపా ఉపాధ్యక్షులు మస్తాన్ షరీఫ్



బెల్లంకొండ: (ప్రజా పాలన) కరోనాతో మృతి చెందిన కుటుంబాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు పి ఎస్ కె మస్తాన్ షరీఫ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను శనివారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనాతో సామాన్యుల జీవితాలు కుదేలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు మొదటి దశలోనే టీకా వేయకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అశ్రద్ధ చేశాయని విమర్శించారు కరోనా అనేక కుటుంబాలలో విషాదం నింపిందని ఇప్పటికైనా టీకా అందరికీ అందే విధంగా నూరు శాతం పూర్తి చేయాలని సమావేశంలో డిమాండ్ చేశారు ఈ కరుణ మహమ్మారి తో మండల ప్రజలు జాగ్రత్త వహించాలన్నారు ప్రతి ఒక్కరూ బయటికి వచ్చేటప్పుడు తప్పనిసరిగా మొఖానికి మాస్క్ ధరించాలని భౌతిక దూరం పాటించాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో బెల్లంకొండ సర్పంచ్ గడ్డి పద్మ జ్యోతి సముద్రం. మాజీ సర్పంచ్ సయ్యద్ జానీ. పి ఎస్ కే రసూల్. కొండవీటి అబ్దుల్ రజాక్ .జబ్బార్. కోమటిగుంట ఇబ్రహీం. భాష తెదేపా నాయకులు కార్యకర్తలు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## కరోనాతో కుదేలైన కుటుంబాలకు భరోసా

### నేడు మాజీ ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

బెల్లంకొండ (ప్రజా పాలన) నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొమ్మాలపాటి శ్రీధర్ కరోనాతో మృతి చెందిన కుటుంబాలను ఆదివారం పరామర్శించనున్నారు మచాయపాలెం గ్రామానికి చెందిన సీబీఎన్ ఆర్మీ సభ్యుడు ఆవారి కరోనాతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఆత్మస్థైర్యం పెంపొందించటానికి తెలుగుదేశం పార్టీ ఈ కుటుంబానికి ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇవ్వనున్నారు అనంతరం వివిధ రోగాలతో బాధపడుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించనున్నారు అనంతరం మండల కేంద్రమైన బెల్లంకొండలో ఉదయం తొమ్మిది గంటలకు విలేకరుల సమావేశం నిర్వహించనున్నారు కావున మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయవలసిందిగా మండల తేదేపా పార్టీ కోరడమైనది.



## తిరుమలను

# గ్రీన్ జోన్‌గా ప్రకటిస్తున్నాం..

(మొదటిపేజీ తరువాయి)

చేయిస్తున్నామని సుబ్బారెడ్డి తెలిపారు. గోవిందుడికి గోవు ఆధారిత వ్యవసాయంతో పండించిన బియ్యంతోనే నైవేద్యం సమర్పిస్తున్నామని చెప్పారు.గత రెండు నెలల్లో అనేక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పిన వైవీ సుబ్బారెడ్డి.. హనుమంతుడి జన్మస్థలం తిరుమలగా తీర్మానం చేశామని గుర్తు చేశారు. ఆకాశగంగ ప్రాంతాన్ని దశల వారీగా అభివృద్ధి చేస్తామన్నారు. గరుడ వారధిని అలిపిరి వరకు నిర్మిస్తామని చెప్పారు. తిరుమలలో ప్లాస్టిక్‌ను బ్యాన్ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సుబ్బారెడ్డి గుర్తు చేశారు.

## దేశంలో విరుచుకుపడనున్న థర్డ్‌వేవ్: ఎయిమ్స్ చీఫ్

(మొదటిపేజీ తరువాయి)

కానీ, పలు రాష్ట్రాలు అన్‌లాక్ చేయడంతో జనం కనీస కొవిడ్ నిబంధనలు కూడా పాటించడం లేదని వాపోయారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే మళ్లీ పాజిటివ్ కేసులు పెరుగడం ఖాయమని డాక్టర్ రణ్‌దీప్ గులేరియా హెచ్చరించారు.

## విశ్వక్రీడలపై కరోనా ప్రభావం

(మొదటిపేజీ తరువాయి)

రోజుకు అయిదు వేల మందికి వ్యాక్సిన్ అందించే ప్రయత్నం చేస్తున్నారు. జపాన్ తల్లుకుంటే అయిపోతుంది కూడా!కరోనా విలయతాండవం చేస్తున్న ఇలాంటి సమయంలో ఒలింపిక్స్‌ను నిర్వహించడం సరికాదంటూ జపాన్ ప్రజలు అంటున్నారు. నిరసనలు తెలుపుతున్నారు. మెజారిటీ ప్రజల మనోగతం ఇదే.. అయినప్పటికీ ఒలింపిక్స్‌ను నిర్వహించాలనే గట్టి పట్టుదలతో ప్రధానమంత్రి యోషిహిదే సుగా ఉన్నారు. ఇప్పుడు నిర్వహించకుంటే లక్షల కోట్ల రూపాయలు వృథా అవుతాయన్నది ఆయన ఆలోచన! జులై చివరి నాటికి జపాన్‌లో దాదాపు మూడున్నర కోట్ల వృద్ధులకు వ్యాక్సినేషన్‌ను పూర్తి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అయితే ఇప్పటి వరకు టీకా ప్రక్రియ చాలా మందకొడిగా సాగింది.. అందుకే ఆ దేశ జనాభాలో రెండు శాతం మందికి కూడా టీకా అందలేదు. ఇప్పుడు ప్రజల భయం అదే! చాలా మందికి ఇంకా టీకాలు అందలేదని, ఇలాంటి సమయంలో ఒలింపిక్స్‌ను నిర్వహించి తమ ప్రాణాలతో చెలగాటం ఆడకూడదంటున్నారు. ప్రభుత్వం మొండివైఖరిని అవలంబిస్తున్నదని విమర్శిస్తున్నారు. కరోనా కట్టడి కోసం ఇప్పటికే జపాన్‌లో కఠిన ఆంక్షలు ఉన్నాయి. టోక్యో నగరంతో పాటు మరో ఆరు ప్రాంతాలలో ఎమర్జెన్సీ పరిస్థితులు ఉన్నాయి. ప్రజలు ఎలాంటి భయాందోళనలు చెందకూడదని, అంతా సజావుగానే జరుగుతుందని ప్రధాని సుగా భరోసా ఇస్తున్నారు. వ్యాక్సినేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని, అందరికీ టీకాను అందిస్తామని ఆయన చెబుతున్నారు. దేశ జనాభాలోని 80 నుంచి 90 శాతం మందికి టీకాలు అందితే అప్పుడు ఎలాంటి సంకోచం లేకుండా ఒలింపిక్స్‌ను నిర్వహించవచ్చని అంటున్నారు. అయితే అది సాధ్యమేనా? కేవలం రెండు నెలల వ్యవధిలో అంతమందికి టీకాలు ఇవ్వగలరా? సరిపడినంత వైద్య సిబ్బంది కూడా లేని పరిస్థితులలో టీకాలు ఎలా ఇప్పించగలరు? ఇవన్నీ ప్రశ్నలే!టోక్యో ఒలింపిక్‌లో పాల్గొననున్న భారత అథ్లెట్లు, కోచ్‌లు, అధికారులకు వ్యాక్సిన్ అందించే ప్రక్రియ మొదలైంది. జాతీయ క్రీడా సంఘాలతో సంప్రదింపులు జరుపుతున్న భారత ఒలింపిక్ సంఘం (ఐవోఏ) వ్యాక్సినేషన్‌పై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. మొత్తంగా 90 మందికి పైగా భారత అథ్లెట్లు టోక్యో ఒలింపిక్స్‌కు అర్హత సాధించినట్లు తెలిసింది. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా 80% మంది క్రీడాకారులు వ్యాక్సిన్ తీసుకొని ఉంటారని అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ(ఐవోసీ) అంచనా వేస్తున్నది.

## దాతలు నిరుపేద క్రీడాకారులకు

### బాసటగా నిలవాలి: జక్కా శ్రీనివాస్

పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: పొన్నూరు పట్టణంలోని 19 వ వార్డు యానాది కాలనీ నివాసి పోతర్లంక స్వరూప స్థానిక ఏ.ఎస్.ఎం ప్రభుత్వ బాలికల పాఠశాలలో 8 వ తరగతి చదువుతూ వెయిట్ లిఫ్టింగ్ క్రీడలో రాణిస్తుంది. అండర్ 40 కేజీ ల విభాగంలో ఇప్పటికే రెండు రాష్ట్రస్థాయి బంగారు పతకాలు సాధించింది. దినసరి కూలీ అయిన తండ్రి పోతర్లంక ప్రభాకర్ తన కుమార్తె కు ఆటలో తొలి మెళకువలు నేర్పి ప్రోత్సహించారు. ఆసక్తికొద్దీ వెయిట్ లిఫ్టింగ్ క్రీడలో మెళకువలు ఇట్టే పట్టిన స్వరూప చిన్నతనంలోనే రాష్ట్రస్థాయి పోటీలలో రాణించటంతో ఆటల్లో మరింత ప్రావీణ్యానికి ప్రోత్సాహకులు కోసం ఎదురుచూస్తుంది. తన తండ్రి ద్వారా స్వరూప విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పొన్నూరు నియోజకవర్గ ఇంచార్జి జక్కా శ్రీనివాస్ స్వరూప ప్రాక్టీస్ చేస్తున్న తీరును గమనించి ఆటలో మెళకువలు చెప్తూ ప్రోత్సాహాన్నిస్తున్నారు.శనివారం రాహుల్ గాంధీ జన్మదినం సందర్భంగా నగదు ప్రోత్సాహాన్ని అందించి అభినందించారు. ఈ సందర్భంగా జక్కా శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడాకారులుగా రాణించాలంటే పట్టుదల, స్వీయ క్రమశిక్షణ తోపాటు ప్రోత్సాహం అవసరమన్నారు. స్వరూపలాంటి మట్టిలో మాణిక్యాలను దాతలు ముందుకువచ్చి ప్రోత్సహిస్తేనారు జాతీయ స్థాయిలో రాణిస్తారని, ఎందరో నిరుపేద ఆణిముత్యాలకు దాతలు కరువయ్యారన్నారు. ఆటలకు ఆదిలోనే స్వస్తిచెప్తున్నారని, స్వరూప అలా కాకూడదని ఆశిస్తున్నట్టు చెప్పారు. స్వరూప భవిష్యత్తులో కచ్చితంగా జాతీయస్థాయిలో రాణించి గొప్ప క్రీడాకారిణిగా పేరొందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



# జీవితాంతం జగన్ మోహన్ రెడ్డికి బాసటగా ఉంటాను.:ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

గుంటూరు,జూన్19(ప్రజాపాలన ప్రతినిధి): నా రాజకీయ జీవితంలో ప్రతి అడుగులో నాకు అండగా ఉండి నన్ను నేడు ఈ స్థాయికి చేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి నా జీవితాంతం బాసటగా ఉంటాను అని ఎమ్మెల్సీగా ఎంపికైన లేళ్ల అప్పిరెడ్డి చెప్పారు. శనివారం ఉదయం జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో మద్య వివెాచన ప్రచార కమిటీ కార్యాలయ హాలులో జరిగిన అభినందన సభలో లేళ్ళ అప్పిరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి ప్రసంగిస్తూ నా రాజకీయ జీవితంలో ప్రధాన ఘట్టాలైన మార్కెట్ యార్డ్ చైర్మన్ నియామకం,2014లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ అభ్యర్థిగా ఎంపిక చేయడం, నేడు గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యునిగా నియమించడంలో ప్రధాన భూమి క వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి జీవితాంతం రుణపడి ఉంటాను అని పేర్కొంటూ కృతజ్ఞతలు తెలిపారు. గుంటూరు నగర అభివృద్ధికి, వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్రంలో నిర్మాణ పరంగా బలోపేతం కావడానికి అవిరళ కృషి చేస్తానని తెలిపారు. తన అభివృద్ధికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ వారసత్వం,కులం,అర్ధ బలాలు ఏమీ లేకుండా సామాన్య రైతు కుటుంబంలో జన్మించి స్వయంకృషితో లేళ్ల అప్పిరెడ్డి ఎదగడాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ప్రజా సమస్యలను నిరంతరం అధ్యయనం చేస్తూ వాటి పరిష్కారం కోసం అహర్నిశలు కృషి చేయడం ద్వారానే ప్రజానాయకుడిగా లేళ్ళ అప్పిరెడ్డి ఎదిగారని అన్నారు. మాజీ మంత్రివర్యులు శాసనమండలి సభ్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ ప్రసంగిస్తూ లేళ్ళ అప్పి రెడ్డి రాజకీయ ప్రస్థానంలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నా ఓర్పుతో,సహనంతో రాజకీయ జీవితాన్ని కొనసాగించారని తెలిపారు. 30 సంవత్సరాల రాజకీయ గమనంలో విద్యార్థి, యువజన, కార్మిక నాయకుడిగా ఎంతో ఎత్తుకు ఎదిగారని అభినందించారు. శాసనమండలి సభ్యులు కె.ఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ లేళ్ళ అప్పిరెడ్డి తో తన అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ స్ఫూర్తి ఫౌండేషన్ ద్వారా బహుముఖ కార్యక్రమాలు చేపట్టారని,కార్మిక నేత గా జూట్ మిల్లు కార్మికుల ఆవేదనలను అర్థం చేసుకొని వారి కోసం శ్రమించారని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్ ప్రసంగిస్తూ తాను విద్యార్థి దశలో ఉన్నప్పుడే లేళ్ళ అప్పిరెడ్డి రాజకీయ నేతగా ఎదిగారని వారి నుండి యువత స్ఫూర్తిని పొందాలన్నారు. గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు ప్రసంగిస్తూ లేళ్ళ అప్పి రెడ్డి తోడ్పాటుతో గుంటూరు నగరాన్ని సుందరంగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. వైఎస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి బత్తుల బ్రహ్మానందరెడ్డి ప్రసంగిస్తూ రాజకీయ విలువలు పతనం అవుతున్న నేటి పరిస్థితులలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పార్టీ కోసం,సమాజం కోసం అహర్నిశలు పాటుపడిన వారికి ఉన్నత పదవులను అందించడం అభిలషణీయమన్నారు. ఈ అభినందన సభ కార్యక్రమంలో డిసీసీబి ఛైర్మెన్ ఆర్.రామాంజనేయులు,ప్రముఖ విద్యా వేత్త కన్నా మాస్టర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయసారథి,రిటైర్డ్ ఎస్పీ డాక్టర్ సి. హెచ్ చక్రపాణి,ప్రముఖ సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ,ప్రొ" రామిరెడ్డి, వైయస్సార్ సిపి నాయకులు తుళ్లూరి సూరిబాబు, వలీ వీరారెడ్డి, చైతన్య గోదావరి బ్యాంకు ఆఫీసర్ వీరారెడ్డి తదితరులు ప్రసంగించారు. జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో వివిధ వర్గాల నేతలు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు, పూలదండలతో శాసనమండలి సభ్యులు లేళ్ళ అప్పిరెడ్డి ని ఘనంగా సత్కరించారు.



## సి ఐ వెంకట్రావు కు శుభాకాంక్షలు తెలిపిన ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్. పూర్ణచంద్రరావు




నరసరావుపేట,జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట టూ టౌన్ సిఐ గా బాధ్యతలు చేపట్టిన సి ఐ ఎస్ వెంకట్రావు కు కు ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీల ఐక్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ పొనుగుపాటి పూర్ణచంద్రరావు, ఐక్య వేదిక లీగల్ అడ్వైజర్ జి కిరణ్ కుమార్ కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు పూర్ణచంద్రరావు న్యాయవాది కిరణ్ కుమార్ మాట్లాడుతూ నరసరావుపేటలో టూ టౌన్ సిఐ బాధ్యతలు చేపట్టిన వెంకట్రావు మంచి క్రమశిక్షణ కలిగిన అధికారి అని అన్నారు. పట్టణంలో లా అండ్ ఆర్డర్ సక్రమంగా చేస్తూ విధి నిర్వహణలో మంచి పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.

## రాష్ట్ర వ్యాప్తంగా 21వ తేదీ నుంచి 40 కేంద్రాల్లో కరోనా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాలు




గుంటూరు, జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా మహామ్మారి ప్రపంచాన్ని భయకంపితులను చేస్తున్న నేపథ్యంలో కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ "ఆయుర్వేదం" ను గుర్తించి బహుళ ప్రాచుర్యం లోకి తీసుకు వచ్చింది. ఇందులో భాగంగా కరోనా వ్యాధికి గురికాకుండా ఎదుర్కోవడానికి శరీరానికి అవసరమైన రోగ నిరోధక శక్తిని పెంచటం.... వ్యాధి నివారణ అనంతరం శరీరంలో జరిగిన నష్టాన్ని పూడ్చుకునేందుకు ఆయుర్వేదం ఎంతగానో దోహద పడగలదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై నేషనల్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ముందుగా స్పందించడమే కాకుండా 25 లక్షల రూపాయల తమవంతుగా గా ఖర్చు చేయడానికి సిద్ధమైనదని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేముల భాను ప్రకాష్ తెలిపారు. విజయవాడ ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయవాడ నగరంలో 18 రోజుల పాటు 14 కేంద్రాలు... రాష్ట్ర వ్యాప్తంగా మే లో 26 కేంద్రాల్లో 13 రోజులపాటు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. లాంఛనంగా ఈ శిబిరాలను ఈనెల 21వ తేదీ విజయవాడలోని ప్రభుత్వ ఆయుర్వేద కళాశాలలో రాష్ట్ర ఆయుష్ శాఖ కమిషనర్ కల్నల్ రాములు ప్రారంభిస్తారని తెలిపారు. ఈ నెల రోజుల్లో కనీసం 50 వేల మందికి ఆయుర్వేద మందులు ఇవ్వదలిచామన్నారు. విలేఖరుల సమావేశంలో సంఘ కృష్ణ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ బి.రమేష్ , డాక్టర్ యన్. ధరణి కుమార్ పాల్గొన్నారు.

## టిప్పు సుల్తాను ను అవమానపరిచిన బీజేపీ నాయకులు సోము వీర్రాజు రాజు, విష్ణువర్ధన్ రెడ్డి ని అరెస్టు చేయాలి



నరసరావుపేట, జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట ఎం ఐ ఎం పార్టీ మరియు జస్టిస్ ఫర్ ముస్లిం సంఘం ఆధ్వర్యంలో. టిప్పు సుల్తాన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఏ పి. బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు బీజేపీ నాయకుడు విష్ణ వర్ధన్ రెడ్డి పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన ఎం ఐ ఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మౌలాలి, జిల్లా అధ్యక్షులు కరీముల్లా, జిల్లా సెక్రటరీ మస్తాన్ వలి మరియు జస్టిస్ ఫర్ ముస్లిం వ్యస్థాపకులు మునాఫ్ కరీముల్లా ..కడపజిల్లా లో ప్రొద్దుటూరులో టిప్పు సుల్తాన్ విగ్రహం ప్రభుత్వఅనుమతితో ఏర్పాటు చేస్తుంటే అది చూసి ఓర్వలేక బీజేపీ అధ్యక్షుడు సోము వీర్రాజు, విష్ణ వర్ధన్ రెడ్డి టిప్పు సుల్తాన్ చరిత్ర తెలుసుకోకుండా మాట్లాడి బీజేపీ రాజకీయాలకు వాడుకొని ఆంధ్ర ప్రదేశ్ ను మరో యూపీ చేయాలనీ అన్న దమ్ముల్లా ఉంటున్నా హిందు ముస్లిం సోదరుల మధ్య వివాదాలు పెట్టి పబ్బం గడపాలని బీజేపీ చూస్తూతుందని అన్నారు. మిస్సెల్ మ్యాన్ గా పేరు గాంచి మిస్సెల్ నీ కనుగొనీ బ్రిటిష్ వారిని గడ గడ లాడించిన గొప్పవీరుడు టిప్పు సుల్తాన్ అలాంటి వీరుడు విగ్రహం అమెరికా నాసా కేంద్రం లో పెట్టుకొని టిప్పు ఘన కీర్తి ప్రపంచదేశాలు కూ చూపుతుంటే బీజేపీ వారు మాత్రం చరిత్ర వక్రీకరించి అబద్దపు ప్రచారాలు చేస్తూ మత ఘర్షణలు చేసే కుట్ర చేస్తున్నారు అలానే గతం లో టిప్పు సుల్తాన్ జీవిత చరిత్ర పాఠ్య పుస్తకాల్లో చదుకున్న మనదేశంలో బీజేపీ ప్రభుత్వం వచ్చినదగ్గరనుంచి చరిత్రలు మార్చి కుల మత గొడవలు పెట్టి ఓటు బ్యాంకు రాజకీయం చేస్తుందని, దేశం లో ఎన్నడూ లేని విధంగా నిత్య అవసరాలు సరుకులు పెట్రోల్ డీజిల్ వంట నూనె లు గ్యాస్ ధరలు పెంచుతు సామాన్య మానవుడు బ్రతికే పరిస్థితి లేదు వాటినీ తగ్గించి పేద మధ్యతరగతి వారిని ఈ కరోనా సంక్షోభంలో ఎలా ఆదుకోవాలని చూడకుండా ఇలా గొడవలు పెట్టాలని చూస్తున్న బీజేపీతన పంథా మార్చుకోవాలని లేని పక్షం లో తగిన బుద్ధి చెబుతామనీ నాయకులు అన్నారు. ఒక్క ప్రొద్దుటూరు లో నే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతటా టిప్పు సుల్తాన్ విగ్రహాలు ఏర్పాటు చేస్తాం అని ఐఎం ఐ ఎం అధ్యక్షులు మౌలాలి అన్నారు. టిప్పు సుల్తాన్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు తో పాటు విష్ణ వర్ధన్ రెడ్డి నీ తక్షణమే అరెస్టు చేయాలనీ కోరుతూ నరసరావుపేట ఒకటో పట్టణ పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## పంట సాగు హక్కు పత్రం తప్పనిసరి

**తాసిల్దార్- టి. మస్తాన్ రావు**



బెల్లంకొండ: (ప్రజా పాలన) కౌలు సాగుచేసే ప్రతి కౌలు రైతు ఏ విధమైన ప్రభుత్వ సాయం పొందాలన్న తప్పనిసరిగా పంట సాగు హక్కు పత్రం (సి సి ఆర్ సి కార్డు) పొందాలని తాసిల్దార్ టీ. మస్తాన్ రావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు మండలంలోని కౌలు రైతులు గ్రామ సచివాలయం నందు కౌలు రైతు కార్డుల కొరకు అర్జీలు సమర్పించుకోవాలి సిందిగా వారు కోరారు ఈ కౌలు రైతు కార్డు మంజూరు వలన భూ యజమానికి ఎలాంటి నష్టమూ ఉండదని ఈ కార్డు వలన కేవలం సబ్సిడీపై విత్తనాలు పొందాలన్న తాము పండించిన పంటను ప్రభుత్వం మద్దతు ధర కు కొనుగోలు కేంద్రాల్లో అమ్మాలన్నా పంటల బీమా పెట్టుబడి సాయం పొందాలన్న ఈ క్రాఫ్ బుకింగ్ చేయించలాన్న నష్ట పరిహారము పొందుటకు ఎంతో తోడ్పడుతుందని కావున ప్రతి కౌలు రైతు అర్జీలు సమర్పించి కౌలు రైతు కార్డు పొందాలని వారు ఒక ప్రకటన ద్వారా తెలిపారు

# జాడే లేని వ్యవసాయ శాఖ హార్టికల్చర్ అధికారులు

**- బి. నాగేంద్ర ప్రసాద్,**
**ప్రధాన కార్యదర్శి - గౌతమ్ బుద్ధా కర్షక సమాఖ్య**

అనంతపురం, జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: అనంతపురం జిల్లాలో వ్యవసాయ, హార్టికల్చర్, ఆత్మ అధికారుల జాడ కనిపించడం లేదు. ఖరీఫ్ సీజనులో ఇచ్చే వ్యవసాయ మెళుకువలు, పంట ఏర్పాట్లు, కొత్త వంగడాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామీణ స్థాయిలో చెప్పే నాథుడే కరువయ్యారు. కరోనా పుణ్యమా అని గ్రామాలకు రాకుండా ముఖం చాటేస్తున్నారు. రైతులకు రావాల్సిన ప్రయోజనాలను, ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన పథకాలను రైతుల వద్దకు తీసుకెళ్లడంలో పూర్తిగా విఫలమయ్యారు. హార్టికల్చర్ డిపార్ట్మెంట్ ద్వారా ఏ పంటలకు ఋణం ఇస్తారు, ఎంత ఇస్తారు? ఇంకుడు గుంతల కు ఎంత ఇస్తారు ? ఇంజెక్షన్ వెల్స్, మల్చింగ్ షీట్, మొక్కలకు సబ్సిడీ తదితర వివరాలు చెప్పే నాథుడే లేడు. కత్తెరలు, కట్టర్లు, కుడిసెలు, పారలు, ఇతర వ్యవసాయ పరికరాలు ఇవ్వడం లేదు. కొత్తగా డ్రిప్ అప్లై చేసుకోవాలంటే ఎప్పుడు సమాచారం అడిగినా ఆరు నెలలు వేచి ఉండండి అంటారు. జిల్లా కేంద్రంలో రైతులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమాలు బంద్ పెట్టి రెండు సంవత్సరాలు అవుతుంది. కనీసం గ్రామీణ ప్రాంతాలల్లో ఎక్సటెన్షన్ కార్యక్రమాలు జరగడంలేదు. పల్లెల ముఖం చుసిన పాపాన పోలేదు. ఇక నాబార్డ్ సంగతి చెప్పక్కర్లేదు. నాబార్డు కు గత సంవత్సరంలో నిధులు రాలేదు కొత్త అప్లికేషన్లు తీసుకోవడం లేదు. అసలు నాబార్డ్ ఆఫిసు ఎక్కడుందో జిల్లా వాసులకు తెలియదు. మండల హార్టికల్చర్ ఆఫిసులు ఎప్పుడు తాళం వేసి ఉంటాయి, ఎప్పుడు తెరుస్తారో తెలియని పరిస్థితి. రైతులు కూడా అలవాటు పడ్డారు, అధికారుల సూచనలు సలహాల అవసరం లేకుండా తమ పని చూసుకుంటున్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా కష్టమర్ హైరింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని రెండు సంవత్సరాలు అవుతుంది ఇంతవరకు ఒక్క హైరింగ్ సెంటర్ ఏర్పాటు చేయలేదు. ట్రాక్టర్లు, గుంటకలు , మడకలు, టిల్లర్లు, వ్యవసాయ పనిముట్లు అద్దెకు ఇచ్చే పథకానికి శ్రీ కారం చుట్టి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు ఒక్క గ్రామంలో అమలు పరచలేదు. 857 హైరింగ్ సెంటర్లు గుర్తించారు అందులో లబ్ధిదారులు అధికార పార్టీకి చెందిన వారు, ఒకే సామజిక వర్గానికి పెద్ద పీట వేయడంతో ఉపసంహరించుకున్నారు.

## ఆనందయ్య మందు పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి

సింగరాయకొండ,జూన్19( ప్రజాపాలన ప్రతినిధి):ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి సింగరాయకొండలో ఆదివారం ఉచితంగా ఏర్పాటు చేస్తున్న ఆనందయ్య మందు పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పిడిసిసి బ్యాంకు ఛైర్మన్,కొండపి నియోజకవర్గం వైయస్సార్ పార్టీ ఇంచార్జి డాక్టర్ మాదాసి వెంకయ్య చెప్పారు. శనివారం ఆయన సింగరాయకొండ వచ్చి ఆనందయ్య మందు పంపిణీకి కేటాయించిన రైల్వేస్టేషన్ రోడ్డులోని బాలికల పాఠశాల ప్రాంతాన్ని వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు తాటిపర్తి చంద్రశేఖర్, సర్పంచ్ తాటిపర్తి వనజ లతో కలసి పరిశీలించారు. మందు పంపిణీ కార్యక్రమం కొరకు పాఠశాలలో చేపట్టాల్సిన ఏర్పాట్ల గురించి పరిశీలించారు. మందు పంపిణీ కార్యక్రమం లో ఎక్కడ ప్రజలకు,పంపిణీ చేసే కార్యకర్తలకు ఇబ్బందులు కలుగ కుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు ఆయన సూచనలిచ్చారు. మందు తీసుకునేందుకు వచ్చే ప్రజలకు అసౌకర్యం కలు గకుండా తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను కోరారు. ప్రజలు ఎక్కడ హడావుడి పడకుండా క్రమశిక్షణ తో నిర్వాహకులు ఏర్పాటు చేసే క్యూ లైన్లలో వ్యక్తి గత దూరం పాటిస్తూ మాస్క్ లు తప్పనిసరిగా ధరించి మందు పొందేందుకు రావాలని వెంకయ్య కోరారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్,వైసిపి నాయకులు,సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సచివాలయ నిర్మాణాలను పరిశీలించిన ఎంపిడివో

కందుకూరు,జూన్19(ప్రజాపాలన ప్రతినిధి):భవన నిర్మాణ పక్షోత్సవాలలో భాగంగా శనివారం కొండముడుసు పాలెం, కంచరగుంట గ్రామ పంచాయతీలలోని గ్రామ సచివాలయములు, వైఎస్.ఆర్. రైతు భరోసా కేంద్రములు, వై.ఎస్.ఆర్. హెల్త్ క్లీనిక్ లు, మరియు బల్క్ మిల్క్ యూనిట్ భవనముల నిర్మాణములను ఎం.పి.డి.ఒ. పి, విజయ శేఖర్ ఆధ్వర్యములో మండల టీం సందర్శించడం జరిగినది. భవన నిర్మాణ పురోగతిని గ్రామ కమిటీ మరియు కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు . కంచరగుంట గ్రామములో ఇప్పటి వరకు మూడు భవనాలకు ఎటువంటి స్థలము కేటాయిచలేదని గ్రామస్థులు తెలియజేసారు. సదరు విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తెలియజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమములో విస్తరణాధికారి కె. రఘు బాబు, ఏ.ఈ. పి.ఆర్. తిరపతి రెడ్డి , ఏ.పి.ఒ. సుజాత మరియు పంచాయతి కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు గ్రామ సర్పంచ్ లు పాల్గొన్నారు.

## తహశీల్దార్ చే నిత్యావసర సరుకుల పంపిణీ



నరసరావుపేట, జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: నరసరావుపేట మండలం లింగంగుంట్ల గ్రామంలో కోవిడ్ బాధితులకు . తాసిల్దార్ రమణ నాయక్ సంరక్ష సొసైటీ ,కోటప్ప కొండ వారి సౌజన్యంతో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కోవిడ్ వలన కుటుంబయజమానిని కోల్పోయిన జి.అక్కమ్మ భర్త రాంబాబు ,కోవిడ్ బాధితులైన జి.వెంకాయమ్మ భర్త రాజుదేవర గురవమ్మ భర్త కోటయ్యలతో మరో నలుగురికి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కోవిడ్ మహమ్మారిని తరమాలంటే స్వచ్ఛంద సేవాసంస్థల తోడ్పాటు అవసరమని సంరక్ష సొసైటీ వారి సేవాకార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. గతసంవత్సరం కూడా కోవిడ్ బాధితులను ఆదుకొన్నారని తహశీల్దార్ గుర్తుచేశారు.. ఈ కార్యక్రమం లో లింగంగుంట్ల గ్రామ షెడ్యూల్ కులాల సంక్షేమం మరియు అభివృద్ధి అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.రవికుమార్ సంరక్ష ప్రతినిధులు పాల్గొన్నారు.



ప్రజాపాలన

సంపాదకీయం

ఆదివారం 20, జూన్ 2021

# స్టీల్‌ప్లాంట్‌కు గంగవరం పోర్టు వరమా ? శాపమా ?

స్టీల్‌ప్లాంట్ నుంచి తీసుకున్న 1800 ఎకరాల బదులు, రాష్ట్ర ప్రభుత్వానికి 10.4 శాతం వాటాలు అప్పజెప్పింది. 1800 ఎకరాల భూములు స్టీల్‌ప్లాంట్‌వి కాగా, వాటాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే విధంగా ఒప్పందం కుదిరింది. 'సొమ్ము ఒకరిది, సోకు ఒకరిది' అన్న చందంగా మారింది. అదానీ గ్రూపు గంగవరం పోర్టు స్వాధీనం చేసుకోవడం వల్ల ఎగుమతి, దిగుమతుల టారిఫ్‌లు అడ్డగోలుగా పెంచుతారు. దీనివల్ల విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ప్రతి యేటా వందల కోట్లల్లో నష్టాలు వస్తాయి. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సముద్రతీరం ఒక వరం. 1960వ దశకం వరకు ప్రపంచంలోనే స్టీల్‌ప్లాంట్‌లన్నీ గనులు, ఖనిజాలున్న ప్రాంతాల్లో నిర్మించేవారు. తరువాత కాలంలో సముద్రతీరంలో స్టీల్‌ప్లాంట్‌ల నిర్మాణం ఎగుమతి, దిగుమతులకు లాభకరంగా భావించారు. భారతదేశంలో ప్రథమంగా నిర్మించిన భిలారు, బొకారో, దుర్గాపూర్, రూర్కెలా స్టీల్‌ప్లాంట్‌లన్నీ ఇనుప ఖనిజం లభించే గనులకు దగ్గరలో నిర్మించబడ్డాయి. ఇవన్నీ ఉత్తర భారతదేశం లోనే వున్నాయి. 5వ భారీ స్టీల్‌ప్లాంట్ ఎక్కడ నిర్మించాలనే విషయాన్ని ఆంగ్లో అమెరికన్ కన్సార్టియం అనే అంతర్జాతీయ సంస్థకు కేంద్ర ప్రభుత్వం 1963లో అప్పగించింది. ఈ కన్సార్టియం దక్షిణ భారత దేశమంతటా పర్యటించి సముద్రతీరమున్న విశాఖపట్నంలో భారీ స్టీల్‌ప్లాంట్ నిర్మించాలని సిఫార్సు చేసింది. సహజ సిద్ధమైన గంగవరం పోర్టు లోతు అత్యధికం 21 మీటర్లు. అందువల్లే నేడు రెండు లక్షల టన్నుల సామర్థ్యం కల్గిన పనామా షిప్‌లు ఇక్కడకు రాగలుగుతున్నాయి. అన్ని రకాలైన ఇనుము, బొగ్గు, ఇనుప ఖనిజం, ఎరువులు, సున్నపురాయి, బాక్సైట్, ముడి పంచదార, అల్యూమినా వంటి అత్యంత విలువైన సరుకుల ఎగుమతి, దిగుమతులకు సులభతరమైంది. విశాఖ స్టీల్‌ప్లాంట్ నిర్మాణంలో భాగంగా గంగవరం, దిబ్బపాలెం గ్రామాల నుంచి 1800 ఎకరాల భూసేకరణ జరిగింది. ప్రజలు, ముఖ్యంగా మత్స్యకారులు విశాఖ స్టీల్‌ప్లాంట్ కోసమని ఈ భూములను త్యాగం చేశారు. భారతదేశంలో ఏ స్టీల్‌ప్లాంట్‌కూ లేని సముద్రతీరం ఒక్క విశాఖ స్టీల్‌ప్లాంట్‌కే వుంది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు గంగవరం పోర్టు పక్కనే వుండడం ఒక వరం. గంగవరం పోర్టును తరువాత కాలంలో బిజెపి, కాంగ్రెస్, టిడిపి లు ప్రయివేటు కంపెనీలకు అప్పగించడం స్టీల్‌ప్లాంట్‌కు శాపంగా మారింది. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వున్న కాలంలో డివిఎస్ కన్సార్టియం అనే ప్రయివేటు కంపెనీకి గంగవరం పోర్టును అప్పగించాలని సకల ప్రయత్నాలు చేశారు. కానీ కేంద్ర స్టీల్, నౌకాయాన, రక్షణ మంత్రిత్వ శాఖలు తీవ్రంగా వ్యతిరేకించాయి. స్టీల్‌ప్లాంట్ కోసం ఏర్పాటు చేయాల్సిన పోర్టును ప్రయివేటు సంస్థలకు ఇవ్వడాన్ని స్టీల్ మంత్రిత్వశాఖ ముందు వ్యతిరేకించింది. విశాఖ స్టీల్‌ప్లాంట్ 1800 ఎకరాలను ప్రయివేటుకు ఇవ్వడాన్ని ఆనాటి స్టీల్‌శాఖ మంత్రి నవీన్ పట్నాయక్ తీవ్రంగా వ్యతిరేకించారు. మూడు మంత్రిత్వ శాఖలు వ్యతిరేకించినా నిర్మాణ పనులకు కేంద్రం అనుమతించింది. పోర్టు నిర్మాణానికి విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు సొంత నిధుల్లేవని ప్రయివేటు వారికి ఇవ్వాలని తెలుగుదేశం ప్రభుత్వం ఒత్తిడి చేసింది. అదే సమయంలో విశాఖ పోర్టు ట్రస్ట్, పోర్టు నిర్మాణానికి పూర్తి నిధులు సమకూర్చుతామని, తమకు పోర్టులు నిర్మించే సాంకేతిక పరిజ్ఞానం పూర్తిగా వుందని, విశాఖ పోర్టుకు గంగవరం పోర్టు నిర్మాణ అవకాశం కల్పించాలని ఆనాటి విశాఖ పోర్టు ఛైర్మన్ గోపాలరావు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. అలాగే మేజర్ పోర్టు చట్ట ప్రకారం 200 కిలోమీటర్ల మధ్యలో వేరొక పోర్టు నిర్మించరాదు. అందువల్ల స్టీల్‌ప్లాంట్ శాటిలైట్ పోర్టు ఏర్పాటుకు విశాఖ పోర్టు ట్రస్టు నిర్మిస్తామని తెలియజేశారు. విశాఖపట్నం తూర్పు సముద్రతీరం ముఖద్వారం లాంటిది. భారత తూర్పు నావికాదళ కమాండెంట్ కేంద్ర ప్రధాన కార్యాలయం పక్కనే వున్న గంగవరం పోర్టును ప్రయివేటుకు ఇవ్వడం నాటి రక్షణశాఖ మంత్రి జార్జిఫెర్నాండేజ్ అభ్యంతరం వ్యక్తంచేశారు. తెలుగుదేశానికి చెందిన ఏడుగురు క్యాబినెట్ మంత్రులుగా కేంద్ర ప్రభుత్వంలో ఆనాడు భాగస్వాములుగా వున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు...ప్రధాన మంత్రి వాజ్‌పేయి మెడపై కత్తి పెట్టి కేంద్ర ప్రభుత్వ శాఖలను ఒప్పించారు. ప్రధాని వాజ్‌పేయి ప్రయివేటు పోర్టుకు అన్ని రకాల అనుమతులు ఇచ్చారు. కేంద్ర బిజెపి చట్టాలను ఉల్లంఘించి అనుమతులివ్వడం ద్వారా విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు తీరని అన్యాయం జరిగింది. ఆనాడు బిజెపి, తెలుగుదేశం ప్రభుత్వాలు చేసిన ద్రోహం ఫలితంగా 2004లో గంగవరం పోర్టు ప్రయివేటుపరమైంది. కానీ స్వాధీనం చేసేలోగానే ఎన్నికలు రావడంతో చంద్రబాబు ప్రభుత్వం కూలిపోయింది. తరువాత అధికారంలోకి వచ్చిన వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రభుత్వం కె.వి.పి రామచంద్రరావు ద్వారా డి.వి.ఎస్.రాజు ప్రయి వేటు కంపెనీకి గంగవరం పోర్టు నిర్మాణ అనుమతులు వచ్చాయి. తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండూ పోర్టు యాజమాన్యం దగ్గర పెద్ద ఎత్తున కమీషన్లు పుచ్చుకున్నాయని ఆనాడు ప్రచారం సాగింది. గంగవరం ప్రయివేటు పోర్టు నిర్మాణాన్ని స్థానిక ప్రజలు, మత్స్యకారులు వ్యతిరేకించారు. ఆర్నెల్లు పోర్టు నిర్మాణ పనులు జరగకుండా అడ్డుకున్నారు. వామపక్షాలు, సిఐటియు తీవ్రంగా ప్రతిఘటించాయి. 2006 మార్చి 27న ఉదయం ఆరు గంటలకు అకారణంగా గంగవరం గ్రామంలో ప్రభుత్వం కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో మత్స్యకారుడు చోడిపల్లి నూకరాజు ప్రాణాలు కోల్పోయాడు. 47 మంది నాయకులపై అక్రమ కేసులు బనాయించి నెల రోజులు సెంట్రల్ జైల్లో వుంచారు. నాయకులు జైల్లో వుండగా రాజశేఖరరెడ్డి ప్రభుత్వం...డి.వి.ఎస్. రాజు కంపెనీకి భూములను కట్టబెట్టింది. స్టీల్‌ప్లాంట్ నుంచి తీసుకున్న 1800 ఎకరాల బదులు, రాష్ట్ర ప్రభుత్వానికి 10.4 శాతం వాటాలు అప్పజెప్పింది. 1800 ఎకరాల భూములు స్టీల్‌ప్లాంట్‌వి కాగా, వాటాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే విధంగా ఒప్పందం కుదిరింది. 'సొమ్ము ఒకరిది, సోకు ఒకరిది' అన్న చందంగా మారింది. అదానీ గ్రూపు గంగవరం పోర్టు స్వాధీనం చేసుకోవడం వల్ల ఎగుమతి, దిగుమతుల టారిఫ్‌లు అడ్డగోలుగా పెంచుతారు. దీనివల్ల విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ప్రతి యేటా వందల కోట్లల్లో నష్టాలు వస్తాయి. పాలక వర్గాల నిర్ణయాలు విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు తీరని హానికరంగా మారాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యాబినెట్ 2021 జూన్ 8న గంగవరం పోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాటాలు 10.4 శాతం అదానీ గ్రూపుకు రూ. 645 కోట్లకు అమ్మాలని నిర్ణయించింది. ఈ పోర్టును స్పెషల్ ఎకనామిక్ జోన్‌గా మార్చడానికి కూడా అనుమతించింది. ఈ నిర్ణయం రాష్ట్ర ప్రయోజనాలకు తీవ్ర నష్టం. గంగవరం పోర్టు లోని డి.వి.ఎస్.రాజు కుటుంబం నుంచి 58.1 శాతం వాటాలను రూ. 3604 కోట్లకు, వార్బర్గ్ పిన్కర్స్ అనే విదేశీ కంపెనీ నుంచి 31.5 శాతం వాటాలను రూ.1954 కోట్లకు...ఈ ఏడాది మార్చిలో అదానీ గ్రూపు బలవంతంగా కేంద్ర ప్రభుత్వం ఒత్తిడితో లాక్కొన్నది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముందు ప్రయివేటు పోర్టులను, తరువాత ప్రభుత్వ రంగ పోర్టులన్నింటినీ బలవంతగా లాక్కోవడానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తున్నది. మేజర్ పోర్టు, మైనర్ పోర్టుల చట్టాలను మార్చింది. దేశంలోనే అత్యంత విలువైన అనేక కీలక భారీ పరిశ్రమలను కారుచౌకగా అదానీ, అంబానీలకు కట్టబెడుతోంది. ఈ కోవ లోనే ఎయిర్ పోర్టుల నిర్వహణలో అనుభవం లేని అదానీ గ్రూపుకు ఐదు ఎయిర్ పోర్టులను గత సంవత్సరం కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం అప్పగించింది. గంగవరం పోర్టు అదానీ గ్రూపుకు అప్పగించడంతో విశాఖ పోర్టు ట్రస్టను పోటీలో కేంద్ర ప్రభుత్వం అణచివేస్తున్నది. అదానీకి లాభాలు చేకూర్చుతోంది. అదానీ గ్రూపు రావడం...విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు, రాష్ట్ర ప్రయోజనాలకు తీరని హానికరం.

## సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న మోసాలు..

ఇటీవలి కాలంలో సోషల్ మీడియా వినియోగం అధికమయ్యింది. అదే సమయంలో సోషల్ మీడియా వేదికగా చేసుకుని సైబర్ నేరగాళ్లు అనేక మోసాలకు పాల్పడుతున్నారు. సోషల్ మీడియా నందు ప్రచారం చేస్తూ నకిలీ వస్తువులను విక్రయిస్తున్నారు. బ్రాండ్ ఖాతాల పేరుతో మంచి వస్తువులు విక్రయిస్తాం అంటూ మోసం చేసే నకిలీ అకౌంట్లు ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ లలో అనేకం ఉన్నాయి. ఓ సర్వే ప్రకారం రోజుకు 50 వేల నకిలీఖాతాలు ఇలాంటి వస్తువులను విక్రయిస్తున్నట్లు తేలింది. దాదాపు ఏడాదికి 65 మిలియన్ల నకిలీ పోస్టులు సోషల్ మీడియా నందు ప్రత్యక్షమవుతున్నట్లు సమాచారం. వాటిల్లో అధికంగా బ్యాగులు, షూస్, వస్త్రాలు ఇంకా కొన్ని నకిలీ బ్రాండ్ వస్తువులు అమ్ముతున్నట్లు వెల్లడవుతున్నది. అదేవిధంగా మంచి వడ్డీ రేటుతో లోన్ ఇస్తామని సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియా ద్వారా మెసేజ్ చేస్తుంటారు. ఏదో విధంగా బాధితుల నుంచి డబ్బు లాగాలని వాళ్లు చూస్తారు. ఒక్కసారి డబ్బు నేరగాళ్ల ఎకౌంట్ లల్లో వేశాక మళ్లీ కనిపించరు. డబ్బు కూడా పోతుంది. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ ఉద్యోగాల పేరుతో మోసగాళ్లు నిరుద్యోగులకు వల వేస్తారు. చిరునామా, ఫోన్ నంబర్, పాస్ పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి వివరాలను నిరుద్యోగుల నుంచి సేకరిస్తారు. అంతే ఆ వివరాలను వారికి ఇచ్చారంటే వారు మోసపోయినట్లే. ఆ వివరాలతో నేరగాళ్లు రుణాలు, క్రెడిట్ కార్డులు వారి పేరుపై తీసుకుని డబ్బు వాడుకుంటారు. పెట్టుబడి పేరుతో తక్కువ సమయంలో ఎక్కువ సంపాదిస్తారని సైబర్ నేరగాళ్లు మీకు ఆశలు కల్పిస్తారు. ఒక్కసారి వారు చెప్పినట్టు ఇన్వెస్ట్ చేయగానే వాళ్ల ఆచూకీ తెలీదు. డబ్బు తిరిగి రాదు. ఇంకా విశేషమేమంటే వాళ్ల పోస్టుల్లో లగ్జరీ కార్లు, మంచి డిజైనర్ బట్టలతో పోస్టులు పెట్టి తాము తక్కువ వయసులోనే ధనవంతులైనట్లు కలరింగ్ ఇస్తారు. ఖరీదైన గ్యాడ్జెట్స్, క్లాత్ బహుమతులుగా ఇస్తున్నామంటూ నమ్మబలుకుతారు. వాటిని పొందాలంటే డెలివరీ ఛార్జీలు చెల్లించాలని ఇంకా వ్యక్తిగత సమాచారం ఇవ్వాలంటూ మోసం చేస్తారు. ఇటీవల ఆన్లైన్ రిలేషన్‌షిప్ పేరుతో సైబర్ నేరగాళ్లు అనేక మోసాలకు పాల్పడుతున్నారు. ఇందుకోసం వాళ్లు నెలలు, సంవత్సరాలు కూడా బాధితులతో టచ్ లో ఉంటున్నారు. మంచి సమయం చూసుకుని ఆరోగ్యపరంగా ఎమర్జెన్సీ ఉందనో మరేదో చెప్పి డబ్బు లాగుతున్నారు. ఇలాంటి మోసాల నుంచి ఎలా తప్పించుకోవాలంటే అన్ని సోషల్ మీడియా ఖాతాలకు ఒకే పాస్ వర్డ్ వాడటం మానేయాలి. వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితో ఎక్కువగా పంచుకోకూడదు. ఇంకా సోషల్ మీడియా నందు పెట్టే ఫొటోలు, వీడియోల్లో వ్యక్తిగత సమాచారం లేకుండా చూసుకోవాలి. అపరిచిత వ్యక్తులు, అనుమానిత ఖాతాల నుంచి వచ్చే మెసేజ్ లకు రిప్లై ఇవ్వకూడదు. సోషల్ మీడియాను వినియోగిస్తున్న అమ్మాయిలు ముఖ్యంగా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు చెబుతున్నారు. సోషల్ మీడియా ద్వారా చేసే స్నేహాలకు ఒక పరిధి ఉంటుందని, ఆ పరిధి దాటి గుడ్డిగా నమ్మి ముందుకు వెళ్లవద్దని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎవరు పడితే వారిని నమ్మి ఫోటోలు షేర్ చేయడం, డబ్బులు పంపించడం చెయ్యొద్దని పదేపదే హెచ్చరిస్తున్నారు. బాగా చదువుకున్నవాళ్ళు కూడా ఇలాంటి మోసగాళ్ళు చేతిలో మోసపోవడం తరచుగా జరుగుతుందని, అందుకే సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

– వాసిలి సురేష్
9494615360

# ప్రశ్నిస్తేనే భవిష్యత్తు

'నీవుఆశించే మార్పునకు నువ్వే ప్రతీక కావాల'ని పౌరుల బాధ్యతను ఎలుగెత్తి చాటారు మహాత్మా గాంధీ. రాష్ట్ర భవితకు, తమ భవితకు యువత కంకణబద్ధులు కావాలి. ప్రశ్నించడం మొదలు పెట్టాలి. ప్రశ్నిస్తేనే యువతకి భవిత. అసమర్థత, అవినీతి, అవ్యవస్థ, స్వార్థం వంటి సమస్యలు యువత ముందున్న సవాళ్ళు. యువతలో అత్యధికులు స్వయం ఉపాధికల్పన, ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నవారే. అందుకే దుష్టరాజకీయ శక్తుల పీచమణిచేలా వారు కదం తొక్కాలి. వర్తమానమే కాదు, భవిష్యత్ కూడా లేదని గుర్తించి సంఘటిత శక్తిగా యువత సత్తా చాటాలి. కులాలు, మతాలు, వర్గాల పేరుతో ప్రజలను విడదీస్తున్నారు పాలకులు. ఈ పరిస్థితులను అర్థం చేసుకొని తిప్పికొట్టకపోతే పెను ప్రమాదం ఎదుర్కోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం యువత డబ్బే ప్రధానంగా చూస్తూ రాష్ట్ర ప్రయోజనాలు గురించి ఆలోచించక పోవడం విచారకరం. కుండలోకి అన్నం, జేబులోకి డబ్బులు వచ్చి చేరడంతో ప్రభుత్వం ఏం చేసినా, చెయ్యకపోయినా ప్రశ్నించడం యువత మానేసింది. వెయ్యి కోట్ల రూపాయల పెట్టుబడితో ప్రత్యక్షంగా 1600 మందికి ఉద్యోగాలు కల్పించవచ్చని క్యాడ్ బరీ సంస్థ ఆ మధ్య ప్రకటించింది. మరి ఆ విధంగా చూస్తే లక్ష కోట్ల ప్రజాధనం దోపిడీ చేసినవారు లక్షా 60 వేల మంది యువత భవిష్యత్తును బలితీసుకొన్నారని అర్థం చేసుకోవాలి. అసమర్థుల, అక్రమార్కుల, అవినీతిపరుల పాలబడిన భావి నవ్యాంధ్ర నిర్మాణం గాడిలో పడాలంటే పదును, పరిణితితో ప్రశ్నించే యువజనమే కీలకం. గత ఎన్నికల ముందు యువతకు ఎన్నో హామీలిచ్చి, వారిని బులిపించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తమను ఉద్ధరించింది ఏమిటని ప్రశ్నించాలి. ప్రజలెన్నుకొన్న ప్రభుత్వం వారి అవసరాలు తీర్చడానికి కాకుండా, దోపిడీ విధానాన్ని కొనసాగిస్తూ ప్రజల ఆస్తులను సొంత ఆస్తులుగా భావించి అమ్మేస్తున్నది. అయినవారికి కోట్ల విలువ చేసే ఆస్తులు కారుచౌకగా కట్టబెడుతున్నది. తాయిలాల ఉరవడిలో కొట్టుకుపోతున్న యువత విచక్షణ లేకుండా ఓట్లు వేయడం వల్ల ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. సామాన్య పౌరులు, మేధావులు, యువత ఎంతో బాధ్యతతో, జాగరూకతతో వ్యవహరించాల్సిన సమయమిది. సమాజం ఉన్నతంగా, ఉత్తమంగా పరిఢవిల్లడానికి ప్రశ్నల ప్రవాహాన్ని నిరంతరం వారు కొనసాగించాలి. ప్రశ్న సకల జనహితానికి దోహదపడుతుంది. ప్రశ్నే ప్రగతికి పునాది. అజ్ఞానులకు, అసమర్థులకు, అహంకారులకు ప్రశ్నే విరోధి. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలని కోరుకొనే మేధావులు, రాజకీయాల్లో విలువలు అడుగంటాయని వగచే సంఘాలు ఒకసారి కళ్ళు తెరచి చూడాలి. రాష్ట్రంలో ఏం జరుగుతోందో ప్రజలకు నిర్భయంగా చెప్పగలిగే మేధావులు ముందుకు రావాలి. ప్రతి వ్యక్తి మీద ఏదో ఒక సిద్ధాంత ప్రభావం ఉంటుంది. మేధావులు కూడా తాము కట్టుబడిన సిద్ధాంతానికి అనుగుణంగానే ఆలోచిస్తారు. వారి ఆలోచనలకు విరుద్ధంగా పాలకుల పనితీరు ఉంటే విమర్శించడం సహజం. కానీ ప్రస్తుత పాలకులు విమర్శకులపై ఏదో ఒక ముద్రవేసి వారి నోళ్ళు మూయిస్తున్నారు. ఆ ముద్రలకు భయపడి చాలామంది మేధావులు నోళ్ళు కుట్టేసుకుంటున్నారు. మరికొంతమంది మేధావులు వ్యక్తపరిచే అభిప్రాయాలు చూస్తుంటే వారి వాదనల్లో ఏది సత్యమో, ఏది అసత్యమో తేల్చడం కష్టమవుతుంది. ఇటువంటి కుహనా మేధావుల వల్ల సమాజానికి చేటు తప్ప ఎటువంటి ప్రయోజనం ఉండదు. నిజమైన



మేధావులు తాము చెప్పదలుచుకున్నది నిర్భయంగా చెప్పడానికి ఏమాత్రం సంకోచించరు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, సంఘటనలపై ప్రజాస్వామ్యవాదులు, మేధావులు గళం విప్పాలి. సంఖ్యా బలంతో రాష్ట్ర ప్రభుత్వం పార్లమెంటరీ సంప్రదాయాలను, పద్ధతులను, చట్టాలను కాలరాసి ఇష్టానుసారం పాలన సాగిస్తున్నది. జనచైతన్యమే ప్రజాస్వామ్యానికి రక్ష. ప్రభుత్వం సక్రమమైన పాలన అందించనప్పుడు ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజలదే. పౌరులు ఓటు వేసి తమ బాధ్యత తీరినట్లు భావించడం వల్లనే అరాచకం, అహంకారం, స్వార్థం, అవినీతి, నియంతృత్వం పెరిగిపోయాయి. నిరంతరం ప్రభుత్వ పనితీరును ప్రశ్నించే పరిపక్వత, చైతన్యం ప్రజల్లో ఉండాలి. పాలనలో ప్రజాస్వామ్య పద్ధతులకు పాతరేసినప్పుడు పౌరసమాజం, మేధావి వర్గం, సామాజిక కార్యకర్తలు ప్రశ్నించడంలో చురుగ్గా వ్యవహరించాలి. 16వ లూయి చక్రవర్తి కాలంలో ఫ్రెంచ విప్లవాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. రాజు దాష్టీకాలు భరించలేక, పాలకుల అరాచకం సహించలేక ప్రజలంతా తిరగబడ్డారు స్వేచ్ఛ కోసం, సమానత్వం కోసం, హక్కుల సాధన కోసం. కాబట్టి ప్రశ్నించకపోతే ప్రగతి లేదని గుర్తించి ప్రశ్నించడం మొదలుపెట్టాలి

# వాడు, వీడు అంటే అరేయ్ చంద్రబాబు, ఒరేయ్ లోకేష్ అనాల్సొస్తుంది

## బూతుల మంత్రి అని ప్రెస్ మీట్లు పెట్టినా పట్టించుకోను
## జగన్ ను విమర్శిస్తే ఇద్దరి చరిత్రలను రోడ్డుపై నిలబెడతా
## జగన్ దమ్ము చూసి ఇంటికి పరిమితమైన చంద్రబాబు
## రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని

తాడేపల్లి, జూన్ 19: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని వాడు, వీడు అంటూ సంబోధిస్తే అరేయ్ చంద్రబాబునాయుడు, లుచ్ఛానాయుడు, ఒరేయ్ లోకేష్, బోకేష్ అని అనాల్సొస్తుందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) హెచ్చరించారు. శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి కొడాలి నాని విలేఖర్లతో మాట్లాడారు. పప్పు లోకేష్ కు కొద్ది రోజులుగా ఇంట్లో సరిగా భోజనం పెట్టకపోవడం వల్ల అతను చాలా అసహనంగా ఉంటున్నాడన్నారు. దున్నపోతులా పెరిగి కనీసం ఎమ్మెల్యేగా కూడా గెలవకపోవడం వల్ల ఎటువంటి ఉపయోగం లేదనుకుని కంచాలు, కంచాలు తిండి ఎందుకని పెడుతున్నట్టు లేరన్నారు. దీంతో లోకేష్ అసహనంగా సీఎం జగన్మోహనరెడ్డిపై ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నాడన్నారు. చంద్రబాబు అధికారంలో ఉండగా ఒక చిటికేస్తే జగన్మోహనరెడ్డిని తిరగనిచ్చేవాడిని కాదని లోకేష్ మాట్లాడుతున్నాడన్నారు. అరేయ్ లోకేష్ నీ బాబు తుప్పుగాడు చిటికేసినా, నువ్వొచ్చి తప్పెట్లు కొట్టినా జగన్మోహనరెడ్డి చిటికిన వేలు మీద బొచ్చు కూడా పీకలేరన్నారు. చంద్రబాబు ఊరంతా నీతులు చెప్తుంటాడని, అతనికి దున్నపోతు లాంటి లోకేష్ కన్పించడన్నారు. ఈ అచ్చోసిన ఆంబోతును కర్నూలుకు వదిలాడన్నారు. ఒక ముఖ్యమంత్రిని పట్టుకుని వాడు, వీడు అంటున్నాడని, మగాడివైతే సీబీఐ ఎంక్వైరీ వేయాలని కోరుతున్నాడన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు ఎప్పుడైనా సీబీఐ ఎంక్వైరీ వేశాడా అని లోకేష్ ను ప్రశ్నించారు. కనీసం లోకేష్ అయినా చంద్రబాబును ఈ విషయం అడిగి ఉండాల్సిందని, ఆ తర్వాత సీబీఐ ఎంక్వైరీ గురించి సీఎం జగన్‌ను ప్రశ్నిస్తే బాగుండేదన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పటి వరకు మూడు, నాలుగుసార్లు సీబీఐ ఎంక్వైరీలు వేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామన్నారు. చంద్రబాబు హయాంలో సీబీఐ రాష్ట్రంలోకి రాకుండా చట్టం తీసుకువచ్చారని గుర్తుచేశారు. సీఎం జగన్మోహనరెడ్డి దమ్మును చంద్రబాబు చూశాడని, ఇప్పుడు ఇంటికి పరిమితమయ్యాడన్నారు. చంద్రబాబు, లోకేష్ లిద్దరికీ సిగ్గు, శరం లేకుండా పోయిందన్నారు. చంద్రబాబు, అతని దగ్గరున్న తాబేదారులు పత్రికా సమావేశాలను పెట్టి తనను బూతుల మంత్రి అని అంటున్నారన్నారు. ఇష్టమొచ్చినట్టుగా ఏదైనా అనుకోండని, సీఎం జగన్మోహనరెడ్డిని వాడు, వీడు అని సంబోధిస్తే అరేయ్ చంద్రబాబు, లుచ్చానాయాలా, అరేయ్ లోకేష్, పప్పుగా, బోకేష్ గా అని అనాల్సి వస్తుందన్నారు. ఇంకా పిచ్చివాగుడు వాగితే చంద్రబాబు, లోకేష్ లిద్దరికీ తాట తీస్తామన్నారు. చంద్రబాబు చిటికే సేది ఏంటి, లోకేష్ పీకేదేంటని అన్నారు. చంద్రబాబు చిటికేసినా, లోకేష్ తప్పెట్లు కొట్టినా, టీడీపీ అధికారంలో ఉన్నా, లేకున్నా జగన్మోహనరెడ్డిని కనీసం వ్యక్తిగా కూడా తాకలేరని అన్నారు. సీఎం జగన్ ప్రజాబలం, ఆయనకున్న నిగ్రహ శక్తి, మంచితనం ముందు చంద్రబాబు, లోకేష్ లాంటి లుచ్చాగాళ్ళు నిలవలేరన్నారు. వేయి జన్మలెత్తినా జగన్ చిటికిన వేలు మీద గోరును కూడా తాకలేరన్నారు. పందిలా రోడ్డుపైకి వచ్చి సీఎం జగన్ ను ఇష్టమొచ్చినట్టుగా మాట్లాడితే చంద్రబాబు, లోకేష్ లిద్దరి చరిత్రలను బట్టలూడదీసి రోడ్డుపై నిలబెడతామని మంత్రి కొడాలి నాని అన్నారు.

**రుణమాఫీ చేస్తానని వంగనామాలు పెట్టి వెళ్ళిపోయిన చంద్రబాబు**

రైతులు తీసుకున్న రుణాలన్నీ మాఫీ చేస్తానని అధికారంలోకి వచ్చిన చంద్రబాబు రైతులకు పంగనామాలు పెట్టి వెళ్ళిపోయాడని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి కొడాలి నాని విలేఖర్లతో మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికీ ప్రభుత్వం ఉందన్న భరోసా ఇవ్వాలని సీఎం జగన్మోహనరెడ్డి పనిచేస్తున్నారని చెప్పారు. రెండేళ్ళ కిందట చంద్రబాబు 23 సీట్లకు పరిమితమైనప్పటికీ ఆయనకు కరోనా కష్టాలు తప్పలేదన్నారు. తుప్పు, పప్పులు చంద్రబాబు, లోకేష్ ఇద్దరూ ఇంటికి పరిమితమై దిక్కుతోచని పరిస్థితుల్లో జూమ్ యాప్ పెట్టుకుని సీఎం జగన్మోహనరెడ్డిపై రాష్ట్ర ప్రజల్లో వ్యతిరేక భావన తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నారని తెలిపారు. పేజీలకు పేజీలు పనికిమాలిన లేఖలను సీఎం జగన్ కు రాస్తూ పత్రికలకు విడుదల చేస్తున్నారన్నారు. ఎక్కడో గ్రామ రాజకీయాల్లో ఎవరో చనిపోతే పప్పు లోకేష్ వెళ్ళి నోటికొచ్చినట్టు పిచ్చికుక్కలా సీఎం జగన్మోహనరెడ్డిని అరేయ్, ఒరేయ్ అని సంబోధిస్తున్నాడన్నారు. మరోవైపు చంద్రబాబు కూడా సీఎం జగన్ కు లేఖలు రాస్తూ వాటిని మీడియా ముందుకు తెస్తున్నాడన్నారు. చంద్రబాబు నువ్వు అన్నం తింటున్నావా, గడ్డి తింటున్నావా, మనిషివా, దున్నపోతువా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత టీడీపీ ప్రభుత్వంలో రూ. 996 కోట్ల బకాయిలను చెల్లించకుండా రైతులను వదిలేసి వెళ్ళిపోతే వాటిని సీఎం జగన్మోహనరెడ్డి చెల్లించారని గుర్తుచేశారు. 2017, 18, 19 సంవత్సరాల్లో రైతులకివ్వాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ లు, సున్నా వడ్డీకి రైతులు తీసుకున్న రుణాలకు సంబంధించి దాదాపు రూ. 4 వేల కోట్ల బకాయిలను కూడా 2019 లో జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి అయిన మూడు నెలల్లో చెల్లించారన్నారు. అటువంటి రైతు బాంధవుడు జగన్మోహనరెడ్డిపై నిత్యం విషం కక్కుతూ వస్తున్నారని దుయ్యబట్టారు. అధికారంలోకి వస్తే రూ. 87 వేల కోట్ల రైతు రుణాలను మాఫీ చేస్తానని, మీ భార్యల మెడలో మంగళసూత్రాలను వేసే బాధ్యత నాదని చెప్పి కోటి మంది రైతులను చంద్రబాబు మోసం చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత కోటయ్య కమిటీ వేసి రుణాలను రూ. 24 వేల కోట్లకు కుదించి, వాటిని ఐదు విడతల్లో మాఫీ చేస్తానని చెప్పి కేవలం రెండు విడతలు చెల్లించి రూ. 7 వేల కోట్లు పంగనామం పెట్టి వెళ్ళిపోయిన నీచుడు చంద్రబాబు అని మంత్రి కొడాలి నాని అన్నారు.

**టీడీపీ ప్రభుత్వంలో జరిగిన హత్యలన్నింటికీ చంద్రబాబు బాధ్యత వహిస్తారా**

టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన హత్యలన్నింటికీ చంద్రబాబు బాధ్యత వహిస్తారా అని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ప్రశ్నించారు. శనివారం తాడేపల్లిలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మంత్రి కొడాలి నాని మీడియాతో మాట్లాడారు. లోకేష్ బ్రెయిన్ లెస్ అని, ఆయనను అందరూ బోకేష్ అని అనుకుంటున్నారన్నారు. ఎక్కడ ఎవరు చనిపోయినా అక్కడకు వెళ్ళి సీఎం జగన్మోహనరెడ్డి చంపించారని చెబుతుంటాడన్నారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో టీడీపీ 14 ఏళ్ళు అధికారంలో ఉందని, ఆ సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు ఎక్కడా చనిపోలేదా అని అన్నారు. హత్యలు జరిగి ఉంటే వాటికి చంద్రబాబు బాధ్యత వహిస్తాడా అని ప్రశ్నించారు. వైఎస్సార్ కాంగ్రెస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన చనిపోయిన నాయకులు, కార్యకర్తల కుటుంబాలన్నింటినీ చంద్రబాబు ఇంటికి తీసుకెళ్ళమంటారా అని అన్నారు. గ్రామస్థాయిలో ఉన్న కక్షల కారణంగా రాష్ట్ర ముఖ్యమంత్రులు, పార్టీల అధ్యక్షులకు సంబంధం లేకుండానే కొన్ని గొడవలు, హత్యలు జరుగుతుంటాయన్నారు. వాటన్నింటినీ ముఖ్యమంత్రికి ఆపాదించడం ఎంతవరకు సబబని అన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 27 మంది టీడీపీ నాయకుల హత్యలు జరిగాయని అంటున్నారన్నారు. చంద్రబాబులా జగన్మోహనరెడ్డి శాంతి భద్రతలను వదిలి పెట్టలేదన్నారు. ఆయనలా బరితెగించి ఉంటే అనేక ఘర్షణలు జరిగి ఉండేవని, చాలా మంది ప్రాణాలు కూడా కోల్పోయేవారన్నారు. వాటన్నింటినీ సీఎం జగన్ కట్టడి చేస్తూ వస్తున్నారన్నారు. హత్య అనేది పాపమని, దేవుడున్నాడంటూ రాజకీయాల్లో మార్పు తీసుకువచ్చేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. అందువల్లే ఈ తుప్పు, పప్పులు రోడ్లపై తిరుగుతూ పిచ్చికుక్కల్లా మొరగగల్గుతున్నా మన్నారు. లేకపోతే వీరిద్దరినీ కుక్కల వ్యానుల్లో ఎక్కించి ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో చేర్పించే వాళ్ళమన్నారు. ఎక్కడో గ్రామస్థాయిలో జరిగే ఘర్షణలను ముఖ్యమంత్రికి ఆపాదించడం, జగన్మోహనరెడ్డిని వాడు, వీడు అనడం, రాజారెడ్డి రాజ్యాంగం అంటూ పిచ్చివాగుడు వాగుతున్నారన్నారు. చంద్రబాబు , లోకేషు స్వచ్ఛంగా ఉన్నట్టుగా డ్రామాలాడుతున్నారని, పిచ్చివాగుడు మానకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. రాష్ట్రంలో జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రి పీఠం నుండి వెంటనే దింపి చంద్రబాబును కూర్చోబెట్టాలని టీవీ 5 బీఆర్ నాయుడు, ఈటీవీ రామోజీరావు, ఆంధ్రజ్యోతి రాధాకృష్ణలు నిత్యం చేయని ప్రయత్నం లేదన్నారు. సీఎం జగన్మోహనరెడ్డి శ్రీరామ అన్నా వీళ్ళకు మాత్రం బూతు లాగానే వినబడుతుందని మంత్రి కొడాలి నాని అన్నారు.



## మండలంలో నేడు వ్యాక్సినేషన్ కార్యక్రమం

**- మండలానికి 900 వ్యాక్సిన్ డోసులు**

**- తహశీల్దారు ప్రసాద్**



ప్రజాపాలన - పిట్టలవానిపాలెం : పిట్టలవానిపాలెం మండలంలోని గ్రామాలలో ఆదివారం కొవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుందని తహశీల్దారు ప్రసాద్ తెలిపారు. శనివారం అయన మాట్లాడుతూ మండలంలో ప్రధానంగా 3 వ్యాక్సినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అందులో పిట్టలవానిపాలెం వ్యాక్సినేషన్ సెంటర్ పరిధిలోని పిట్టలవానిపాలెం-150, కొత్తపాలెం-50, మంతెనవారిపాలెం-50, జీన్ పాలెం -50 మొత్తం - 300 దోసులు. ఖాజీపాలెం వ్యాక్సినేషన్ సెంటర్ పరిధిలోని ఖాజీపాలెం-150, పిట్టువారిపాలెం-25, అల్లూరు-75, అలకాపురం-25, పోతనకట్టావారిపాలెం-25 మొత్తం - 300 డోసులు. చందోలు వ్యాక్సినేషన్ సెంటర్ పరిధిలోని చందోలు-150, సంగు పాలెం-25, కోడూరు-25, కోమలి-25, భవనంవారిపాలెం-25 మొత్తం - 300 డోసులు. మండలానికి మొత్తం - 900 వ్యాక్సిన్ డోసులు వచ్చినట్లు చెప్పారు. 45 సంవత్సరాలు నిండిన వారికి, 0-5 సంవత్సరాలు పిల్లలు ఉన్న తల్లులకు మొదటి, రెండవ డోసు వ్యాక్సిన్ వేయనున్నట్లు చెప్పారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు ప్రసాద్ కోరారు.

## రేపు మండలంలో ఆరువందల మొదటి డోస్ వ్యాక్సినేషన్:ఎంపీడీవో -డీజే నాయక్




బెల్లంకొండ: (ప్రజా పాలన) మండలంలోని వన్నాయపాలెం వ నా చాయపాలెం గంగిరెడ్డిపాలెం చంద్రాజుపాలెం గ్రా వా ల ప్రజలకు వ్యాక్సినేషన్ వేయడం జరుగుతుందని బెల్లంకొండ ఎంపీడీవో డీజే నాయక్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు ప్రతి గ్రామానికి 150 మొదటి డోసు వ్యాక్సినేషన్ పంపిణీ చేయడం జరుగుతుందని వారు పేర్కొన్నారు గ్రామ కార్యదర్శులు సచివాలయ సిబ్బంది టెంట్లు కుర్చీలు మంచినీళ్ల సౌకర్యం సిబ్బందికి ఏర్పాట్లను చేయాలని వారు సూచించారు సంబంధిత సచివాలయ సిబ్బంది ఉదయం ఆరు గంటలకే సంబంధిత వ్యాక్సినేషన్ సెంటర్ నందు మెడికల్ ఆఫీసర్ గారికి ఆరుగంటలకు రిపోర్టు చేయవలసిందిగా అదేవిధంగా 7 గంటల నుండి వ్యాక్సినేషన్ పక్రియ ప్రారంభించినట్లు చర్యలు చేపట్టాలని వారు కోరారు వ్యాక్సినేషన్ కు వచ్చే వారు కరోనా నిబంధనలను పాటించాలని వారు పేర్కొన్నారు

## ప్రజలను రెచ్చగొట్టి నాయకుడు అవ్వచ్చు అనుకోవటం లోకేష్ అవివేకం: బీరక సురేంద్ర



వేటపాలెం, జూన్ 19 (ప్రజాపాలన): ప్రజల హృదయ విజేతగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచేలా ప్రజాభిమానంతో 151 సీట్లు గెలుచుకొని ముఖ్యమంత్రి పీఠం అధిరోహించిన గొప్ప నాయకుడు జగన్మోహన్ రెడ్డి అయితే మీ బాబు చంద్రబాబు ఆంధ్రప్రదేశ్ రాజకీయాలల్లో వెన్నుపోటుతో, కుతంత్ర రాజకీయాలకు ఆద్యుడు అయ్యాడు. దొడ్డిదారిన రాజకీయాల్లోకి వచ్చి మంత్రిపదవి చేసిన లోకేష్ ఈరోజు నాయకత్వం గురించి, జగన్మోహన్ రెడ్డి గురించి మాట్లాడటం హాస్యాస్పదం. ఆంధ్రప్రదేశ్ లో సిబిఐకి చంద్రబాబు పెట్టిన నోఎంట్రీ బోర్డ్ ని జగన్మోహన్ రెడ్డి గారు ఎత్తివేసి కొన్ని కేసుల్లో సీబీఐ విచారణ జరుగుతుంది. సీబీఐ వ్యవస్థ మీద నమ్మకంలేక ఆనాడు రాష్టంలోకి అనుమతించని మీరు ఈ రోజు సీబీఐ తో విచారణ జరిపించాలని అడగటానికి లోకేష్ కి సిగ్గుండాలని దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర అన్నారు. ప్రజాక్షేత్రంలో గెలుపొందలేక, దొడ్డిదారిన వచ్చిన ఎమ్మెల్సీ పోతుందని, లోకేష్ నాయకత్వాన్ని ఆ పార్టీ నాయకులే అంగీకరించట్లేదని తీవ్ర నిరాశతో ప్రజలను రెచ్చగోట్టేలా మాట్లాడితే నాయకుడు అవచ్చు అనుకోవటం లోకేష్ అవివేకం అన్నారు. ఈ కార్యక్రమంలో వేటపాలెం మండల వైఎస్ఆర్ సిపి పార్టీ అధ్యక్షులు కొలుకుల వెంకటేష్, పార్లమెంట్ చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి బీరక సురేష్, శ్రీనివాసరెడ్డి, శివకుమార్, నాగరాజు పాల్గొన్నారు.

## నేడు మెగా వ్యాక్సిన్ కార్యక్రమం

వేటపాలెం, జూన్ 19 (ప్రజాపాలన): స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో ఆదివారం మెగా వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తునట్లు ఎంపీహెచ్ఈఓ పి. వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వేటపాలెం, పాపాయిపాలెం, రామన్నపేట, కొత్తపేట గ్రామాల్లో మొదటి దశ కోవిషీల్డ్ వ్యాక్సిన్ పంపిణి నిర్వహిస్తున్నామన్నారు. గతంలో వ్యాక్సిన్ చేయి%శీ%చుకొని 45 సంవత్సరాలు నిండిన పెద్దలకు, 0-5 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న పిల్లల తల్లులకు మొదటి దశ కోవిషీల్డ్ వ్యాక్సిన్ చేస్తారన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## దేశ భద్రతలో కీలకంగా వాయుసేన



న్యూఢిల్లీ,జూన్ 19, ప్రజాపాలన ప్రతినిధి: దేశ భద్రతలో వాయుసేన కీలకంగా వ్యవహరిస్తుందని ఎయిర్ ఛీఫ్ మార్షల్ రాకేశ్ కుమార్ సింగ్ బదౌరియా తెలిపారు. దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకామడమీలో కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ జరిగింది. వైమానిక దళంలో 161 మంది, నేవీలో ఆరుగురు, కోస్ట్‌గార్డ్‌లో ఐదుగురు కెడెట్లు శిక్షణ పూర్తి చేసుకున్నారు. పాసింగ్ ఔట్ పరేడ్‌లో పాల్గొన్న శిక్షణ పూర్తి చేసుకున్న కెడెట్లు పాల్గొన్నారు. పరేడ్‌ను చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్, ఎయిర్ చీఫ్ మార్షల్ ఆర్‌కేఎస్ భదౌరియా సమీక్షించారు. ఈ సందర్భంగా కెడెట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న ఫ్లయింగ్, నావిగేషన్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి వింగ్స్, బ్రెవెట్స్ ప్రదానం చేశారు. అనంతరం భదౌరియా మాట్లాడుతూ 172 మంది ఫ్లయింగ్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. 20,500 గంటల ఫ్లయింగ్ శిక్షణను ఈ బ్యాచ్ పూర్తి చేసిందన్నారు. బీటెక్ పూర్తి చేసిన 87 మంది ఫ్లయింగ్ అధికారులు ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా శిక్షకులను, సిబ్బందిని అభినందించారు. దేశం కోసం త్యాగం చేయడమే ఫ్లయింగ్ అధికారుల ధ్యేయమన్నారు. దేశ భద్రతలో వాయుసేన కీలకంగా వ్యవహరిస్తోందని చెప్పారు. కరోనా కష్టకాలంలో ఆక్సిజన్ సరఫరాలో వైమానికదళం కీలకపాత్ర పోషించిందని తెలిపారు. సరిహద్దుల్లో పూర్తిగా అప్రమత్తంగా ఉన్నామన్నారు.





## గ్రామాల అభివృద్యే ప్రభుత్వ లక్ష్యం: ఎంఎల్ఏ

వేటపాలెం, జూన్ 19 (ప్రజాపాలన): గ్రామాల అభివృద్యే ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తుందని చీరాల శాసనసభ్యులు కరణం బలరామ కృష్ణ మూర్తి అన్నారు. శనివారం మండల పరిధిలోని దేశాయ్ పేట గ్రామంలో నిర్మాణంలో ఉన్న సచివాలయాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ దశలో ఉన్న పలు సచివాలయాలను వేగవంతంగా పూర్తిచేయాలని అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. అలాగే చేపట్టవలసిన పలు అభివృధి పనులపై సమీక్షలు నిర్వహించి, ఇంకా ప్రారంభం కాని పలు నిర్మాణాలను త్వరలోనే ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవాంగ కార్పోరేషన్ ఛైర్మన్ బీరక సురేంద్ర, తహశీల్దార్ కె ఎల్ మహేశ్వరరావు, ఎంపిడివో కె నేతాజీ, ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావు, డిఈ ఎస్ శేషయ్య, ఎఈ నాగేంద్రం, సెక్రటరీ శ్రీనివాసరావు, వైకాపా నాయకులు గవిని శ్రీనివాసరావు, సయ్యద్ షకీల్, నూరుల్లా, కరిముల్లా, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వైసిపి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## వ్యాక్సినేషన్ కార్యక్రమం..

ప్రజాపాలన - చందోలు (పిట్టలవానిపాలెం) : పిట్టలవానిపాలెం మండలంలోని చందోలు పంచాయతీ పరిధిలోని గ్రామాలలో ఆదివారం కొవిడ్ వ్యాక్సినేషన్ కార్యక్రమం జరుగుతుందని చందోలు సర్పంచ్ గౌరీ దేవి విజయ కుమారి, కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ చందోలు పంచాయతీ కేంద్రంగా ఏర్పాటు చేసిన వ్యాక్సినేషన్ సెంటర్ పరిధిలోని చందోలుకు-200, సంగుపాలెంకు-25, కోడూరుకు-25, కోమలి-25, భవనంవారిపాలెంకు-25 గ్రామాలలో కల్పి మొత్తం 300 డోసుల వ్యాక్సిన్ వేయనున్నట్లు చెప్పారు. 45 సంవత్సరాలు నిండిన వారికి, 0-5 సంవత్సరాలు పిల్లలు ఉన్న తల్లులకు మొదటి, రెండవ డోసు వ్యాక్సిన్ వేయనున్నట్లు చెప్పారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

# పర్యావరణ సుస్థిరత కోసం యోగా



యోగా అనే పదాన్ని విన్నప్పుడు, మనకు మొదటగా గుర్తుకు వచ్చేది ? యోగా అభ్యాసం - భౌతిక అంశానికి పర్యాయపదంగా మారినట్లు అనిపిస్తుంది - ఆసనం లేదా భంగిమలు. కానీ అది యోగా యొక్క ఒక అంశం మాత్రమే. 'యోగా' అనే పదానికి అర్థం యూనియన్, మరియు యోగ సూత్రాలు ప్రాచీన యోగ గ్రంథాల ద్వారా, కంటికి కలుసుకోవడం కంటే ఈ అభ్యాసానికి చాలా ఎక్కువ ఉందని తెలుసుకున్నాము. దాదాపు రెండు వేల సంవత్సరాల క్రితం వ్రాసిన పతంజలి యొక్క యోగ సూత్రాలలో , యోగా ఎనిమిది "అవయవాలు" లేదా దశలను కలిగి ఉన్నట్లు వివరించబడింది (అష్టాంగ అంటే సంస్కృతంలో ఎనిమిది అవయవాలు). భౌతిక అభ్యాసం (ఆసనం) వాస్తవానికి మూడవ అవయవం. మొదటి రెండు యమాలు మరియు నియామాలు - జీవించడానికి నైతిక మరియు వ్యక్తిగత మార్గదర్శకాలు. ఈ విభాగంలోనే మన చాపలపై మనలో చాలామంది చేసే పనులను మన జీవితాంతం మరియు ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు అనుసంధానించే చాలా సమాచారం మనకు లభిస్తుంది. మిగిలిన అవయవాలు (ప్రాణాయామం, ప్రతిహారా, ధరణ, ధ్యాన, సమాధి) చివరికి విశ్వ ఆత్మతో వ్యక్తిగత ఆత్మ యొక్క ఐక్యతకు దారితీస్తాయి. కాబట్టి విశ్వంతో సంబంధాన్ని గ్రహించడం మనలో చాలా మందికి సాగదీయవచ్చు. కానీ అది అంత వియుక్తంగా మరియు వెలుపల ఉండవలసిన అవసరం లేదు - అలాగే సహజ వాతావరణం మన చుట్టూ ఉన్న ఏకత్వాన్ని మరియు ఐక్యతను చూడటానికి ఒక మార్గంగా ఉపయోగపడుతుంది. మెట్టా ఎర్త్ బ్లాగులో రస్సెల్ కామ్‌స్టాక్ రాసిన మెట్టా ఎర్త్ యోగా పుస్తకం యొక్క సారాంశం ఇలా ఉంది, "యోగా మరియు సుస్థిరత ఎలా సంబంధం కలిగి ఉన్నాయి? మీ తలపై ఏమి నిలబడవచ్చు మరియు గ్రహం యొక్క విధి ఉమ్మడిగా ఉండవచ్చు? యోగా సాధన చేయడం వలన ప్రపంచాన్ని మంచి ప్రదేశంగా మార్చాలా సహాయపడుతుంది? ఒకరి అనుసంధాన భావన, జన్మ ఐక్యత మరియు అన్ని విషయాలతో పరస్పరం ఆధారపడటం గురించి అవగాహన కల్పించే సూత్రాలపై యోగా స్థాపించబడిందని అందరికీ తెలుసు. ఈ కేంద్ర సిద్ధాంతాలు యోగా సాధన ద్వారా సహజంగా పర్యావరణ స్పృహను తెలియజేస్తాయి. బహుశా మరింత ముఖ్యంగా, యోగా సమాజం మరియు భూమి యొక్క మంచి కోసం చేతన, శాంతియుత, పర్యావరణ నాయకత్వాన్ని ప్రేరేపించగలదుయోగాను అభ్యసించడం మొదలుపెట్టే స్నేహితులు, ఔత్సాహికులు మరియు కుటుంబ సభ్యుల పరిణామానికి తరచుగా సాక్ష్యమిస్తారు, యోగ అభ్యసం ద్వారా వారి జీవితంలో ఇతర ఆరోగ్యకరమైన నిర్ణయాలు తీసుకుంటారు, అది మనం తినే ఆహారం పట్ల ఎక్కువ శ్రద్ధ చూపుతున్నా లేదా ఆరోగ్యకరమైన కార్యకలాపాలకు అనుగుణంగా వారి జీవనశైలిని మార్చుకున్నా. యోగా గురువు మైఖేల్ స్టోన్ తన యోగా ఫర్ ఎ వరల్డ్ అవుట్ ఆఫ్ బ్యాలెన్స్ పుస్తకంలో ఇలా అన్నారు, "యోగా యొక్క పద్ధతులు - శరీర అభ్యాసాలతో సహా, శ్వాసతో పనిచేయడం మరియు సహజత్వంను కనుగొనడం మనస్సు - మనస్సు, శరీరం మరియు శ్వాస ప్రపంచంలోనే ఉన్నాయని మరియు ఏ విధంగానైనా ప్రాపంచిక జీవితానికి దూరంగా ఉండవని వారు గ్రహించే వరకు జీవితంలోని ప్రతి కోణంలోనూ నడిచే చాలా లోతైన కొనసాగింపుకు పునః స్థితి సాధించేవారు. "ఈ పునఃస్థాపన యొక్క ఒక అంశం ప్రాణం పై దృష్టి పెట్టడంలో కనిపిస్తుంది. ప్రాణాన్ని అన్ని స్థాయిలలో విశ్వం విస్తరించే 'జీవన శక్తి' గా నిర్వచించారు. చాప మీద, మన శారీరక యోగాభ్యాసంలో, ఈ ప్రాణానికి, ఈ శక్తికి, మన శరీరాలలోనే దృష్టి పెట్టడంపై తరచుగా దృష్టి ఉంటుంది. యోగా యొక్క తత్వశాస్త్రం ఆ బోధను తీసుకుంటుంది మరియు అన్ని జీవులను కవర్ చేయడానికి విస్తరిస్తుంది. ఈ శక్తిని మనం అనుభవిస్తే, మనకు ప్రాణం పోసే అదే శక్తి ఇతర మానవులు, జంతువులు, కీటకాలు, మొక్కలు మరియు ఈ ఉనికిని సృష్టించే అతిచిన్న జీవులలో కూడా కనిపిస్తుంది. యోగా మిమ్మల్ని ప్రపంచానికి మరింత సున్నితంగా చేస్తుంది అని అష్టాంగ యోగా యొక్క వంశ హోల్డర్ పరమగురు ఆర్. శరత్ జోయిస్ ఇటీవల జరిగిన సమావేశంలో వివరించారు. భాగస్వామ్య శక్తి మరియు సాధారణ జీవన శక్తి యొక్క ఈ సాక్షాత్కారం ద్వారా, మనము ఇతర జీవులను గౌరవించడం నేర్చుకుంటాము అలాగే ఈ భూమిపై జీవించడానికి ప్రతి జంతువుకు సమాన హక్కులు ఉన్నాయని అర్థం చేసుకుంటాము. పరమగురు శరత్జీ జోయిస్ చెట్లు నాటడం కూడా యోగాలో ఒక భాగం అని అంటారు . అష్టాంగ యోగా యొక్క ముగింపు మంత్రం మన అభ్యాసంలో మనం పండించే ఈ శక్తిని మరియు అవగాహనను తీసుకొని 'ప్రతిచోటా అన్ని జీవుల' శ్రేయస్సు కోసం ప్రపంచంలోకి తీసుకువెళ్ళమని అభ్యాసకులుగా ఎలా నిర్దేశించబడ్డారనేదానికి ఉదాహరణ.

అన్ని తరాల సంక్షేమాన్ని పరిరక్షించడం కోసం భూమి పాలకులు ధర్మ మార్గంలో ఉండనివ్వండి .

మతపరమైన, మరియు ప్రజలందరూ ఎప్పటికీ ఆశీర్వదించబడతారు,

ప్రతిచోటా అన్ని జీవులు సంతోషంగా మరియు స్వేచ్ఛగా ఉండగలవు ఓం శాంతి, శాంతి, పరిపూర్ణ శాంతి ??

- మంగళ మంత్రం

యోగా ఉద్దేశించిన ఉద్దేశ్యానికి మన మనస్సులను తెరవగలిగితే, అది మన జీవితాలకు తీసుకువచ్చే శారీరక, మానసిక మరియు మానసిక ఆరోగ్యంతో పాటు, పర్యావరణ సుస్థిరతను ప్రోత్సహించడానికి ఈ అభ్యాసాన్ని అనుమతించాలనే ఆశ ఉంది.

మనతో మరియు మన చుట్టూ ఉన్న ప్రపంచంతో వ్యవహరించడంలో మనకు సహాయపడటానికి యోగా మార్గదర్శకాలు మరియు సాధనాల సమితిని అందిస్తుంది. ఇది మన అంతర్గత అవసరాలు మరియు కోరికలను నిర్వహించడానికి ఒక ఫ్రేమ్‌వర్క్‌ను అందిస్తుంది, మరియు సంఘాలు మరియు సమాజాలకు వర్తించినప్పుడు, స్థిరమైన జీవనానికి మరియు ప్రపంచ మార్పుకు టూల్‌కిట్ కావచ్చు. యోగా యొక్క సూత్రాలను వ్యక్తిగతంగా ఆచరణాత్మకంగా వర్తింపజేయడంలో మన సంబంధంలో పెద్ద ఎత్తున మార్పుకు దారితీస్తుందని మేము నమ్ముతున్నాము.

## పదవులు పొందారు - పత్తాలేకుండా పోయారు

### రాజధాని జిల్లాలో తెలుగుదేశం పార్టీ దీనస్థితి

గుంటూరు బ్యూరో. ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ అగ్రనేతలకు గుంటూరు జిల్లా ఖిల్లా.. అలాంటి గుంటూరు జిల్లాలో 5 ఏళ్ల అధికారంలో అగ్ర తాంబూలంలో ఉన్న మంత్రులు, ముఖ్య నేతలు ముఖం చాటేయడం ఆ పార్టీలో నిస్తేజాన్ని కలిగిస్తుంది. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం, పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఉండే ప్రధాన ప్రాంతం ఇది. అయినా అధికారంలో పదవులు పొందిన నేతలు పార్టీ కార్యక్రమాల్లో కనిపించడం లేదు. ఐదేళ్లు ముఖ్యమైన మంత్రిపదవి అనుభవించిన పత్తిపాటి పుల్లారావు ప్రతిపక్షంలో ఏ ఆందోళన కార్యక్రమం ముందుండి నడిపించినది లేదు. హైదరాబాదులో మకాం ఉంటూ అప్పుడప్పుడు చిలకలూరిపేటకు అతిథిగా వచ్చిపోతున్నారు. హెూం మంత్రికి సమాంతరంగా పోలీస్ శాఖను శాసించిన గురజాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు గుంటూరుకు పరిమితమై అప్పుడప్పుడు మీడియా ప్రకటనలలో కనిపిస్తున్నారు. నియోజకవర్గ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం లేదని కార్యకర్తల నుండి విమర్శలు వినిపిస్తున్నాయి. నరసరావుపేట ఎంపీగా చేసిన రాయపాటి సాంబశివరావు ఆయన కుటుంబ సభ్యులు ఈ రెండేళ్ల పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్న దాఖలాలు లేవు. పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ కూడా మెరుపులా మెరుస్తూన్నారు. గుంటూరు ప్రస్తుత తెలుగుదేశం ఎంపీ గల్లా జయదేవ్ కేవలం పార్లమెంటు సమావేశాలకు పరిమితమయ్యారు. మార్కెట్ యార్డ్ చైర్మన్లు గా చేసిన మన్నవ సుబ్బారావు, వెన్నా సాంబశివారెడ్డి లు పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం లేదు. వీళ్లందరూ అధికార పార్టీ నుండి ఎదురవుతున్న ఒత్తిళ్లు, అక్రమ కేసులు, అవినీతి ఆరోపణలు, సిబిఐ, సిఐడి కేసులతో కనిపించకుండా తిరుగుతున్న వాదనలు లేకపోలేదు. ఇక మాచర్ల, సత్తెనపల్లి, లకు సరైన నాయకత్వం లేక ఇంచార్జ్ లను కూడా నియమించక అక్కడ పార్టీ జండా మోసే నాధుడే కరువయ్యారు. నరసరావుపేట ఇన్చార్జిగా గత ఎన్నికల్లో ఓడిపోయిన డాక్టర్ చదలవాడ అరవిందబాబును ఆ పార్టీ ఇన్చార్జిగా నియమించినా ఒక బలమైన సామాజిక వర్గం ఆయనకు సహకరించడం లేదని చెబ్తున్నారు. కోడెల శివప్రసాద్ లాంటి ఉద్దండుడు పనిచేసిన ఆ కోటలో అరవింద బాబు శక్తి సామర్థ్యాలు సరిపోవడం లేదని కొందరు పార్టీ పెద్దలు అభిప్రాయపడుతున్నారు. పొన్నూరు నియోజకవర్గం కు చెందిన మాజీ ఎమ్మెల్యే దూళిపాళ్ళ నరేంద్ర పార్టీలో సీనియర్ నేత. ఆయన సంగం డైయిరీ ఛైర్మన్ గా ఆ సంస్థ కార్యకలాపాలకు పరిమితమై పార్టీ కార్యక్రమాల్లో అంటిముట్టనట్లుగా ఉన్నారనే విమర్శలు కూడా ఉన్నాయి. ఇటీవల దూళిపాళ్ళ నరేంద్ర ను ఏసీబీ అరెస్ట్ చేసిన సమయంలో జిల్లా పార్టీ నేతల నుంచి పెద్దగా రీయాక్షన్ రాలేదని చెప్పవచ్చు. నారా లోకేష్ పోటీ చేసిన మంగళగిరిలో కార్యకర్తలకు అండగా నిలిచే స్థానిక నాయకుడు ఎవరన్నది అగమ్యగోచరంగా మారింది. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నుండి గెలిచిన మద్దాల గిరి వైసీపీకి మద్దతునిచ్చి జగన్ పంచన చేరడంతో ఇక్కడ అదే పరిస్థితి నెలకొంది. గుంటూరు తూర్పు నియోజకవర్గం లో ముస్లిం యువరక్తాన్ని తెలుగుదేశం పార్టీ చేసిన ప్రయోగం అక్కడి సీనియర్లలో అసంతృప్తికి దారితీసింది. ఏప్రిల్ లో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో ఘోర పరాజయం చవి చూడాల్సి వచ్చింది. బాపట్లలో గత అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అన్నం సతీష్ బీజేపీ జెండా కప్పుకోవడంతో అక్కడ పార్టీకి నాయకత్వ కొరత వచ్చింది. పత్తిపాడు నుండి పోటీ చేసిన డొక్కా మాణిక్యవరప్రసాద్ ఎమ్మెల్సీకి రాజీనామా చేసి వైసీపీతో చేరి ఎమ్మెల్సీ అయ్యారు. దీంతో ప్రత్తిపాడులో నాయకత్వ లోపం ఏర్పడింది. రేపల్లె తెలుగు దేశం నుండి గెలిచిన అనగాని సత్యప్రసాద్ అక్కడి నియోజకవర్గ ప్రజల సమస్యల కోసం చేస్తున్న పోరాటం అంతంత మాత్రమే. బాపట్ల ఎంపీ గా పోటీ చేసిన శ్రీరామ్ మాల్యాద్రి కూడా పార్టీ కార్యక్రమాల్లో అంతంతమాత్రంగానే పాల్గొంటున్నారు. రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ గా పనిచేసిన నన్నపనేని రాజకుమారి పార్టీ కమిటీలో ప్రాధాన్యత ఇవ్వలేదని అలకబూని ఉన్నారు. పోలిట్ బ్యూరోలో ఉన్న గల్లా అరుణ పార్టీ పదవులు వద్దని దూరంగా ఉన్నారు. రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ గా చేసిన దాసరి రాజా మాస్టారు ఇటీవల తెలుగుదేశం పార్టీకి గుడ్ బై చెప్పారు. అమరావతి రాజధాని కోసం రైతులు 565 రోజులుగా నిర్విరామంగా ఉద్యమం నడుపుతూ ఉంటే అండగా ఉండాల్సిన తెలుగుదేశం పార్టీ నాయకత్వం ప్రెస్ మీట్లతో సరిపెడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఏదిఏమైనా తెలుగుదేశం కు అండగా ఉన్న గుంటూరు జిల్లా నాయకత్వంలోనే ఈ పరిస్థితి నెలకొని ఉంది అంటే పార్టీ మనుగడ ఎలా ఉంటుందో అన్న ఆందోళన కేడర్లో కనిపిస్తుంది. అధికారం కోల్పోయి రెండేళ్లు అయినా నాయకుల్లో చలనం కనిపించడం లేదు. కేడర్ ను నడిపించే పటిష్టమైన నాయకత్వం కోసం ఆ పార్టీ కార్యకర్తలు ఎదురుచూపు తప్పడం లేదు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు గుంటూరు జిల్లా నాయకత్వం పనితీరును ప్రక్షాళన చేసి పూర్వ వైభవం తేవాలని పలువురు కోరుతున్నారు.


Ph : 040-23233989
SNEHA MACS Ltd.
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
SNEHA MACS
SNEHA CLUB
E-mail : info.hyd@snehamacsltd.com
Visit us : www.snehamacsltd.com

బహుజన బ్యాంకు నిర్మాణం కోసం
రండి.. కదలి రండి...!
బహుజన ఆర్థికాభివృద్ధితోనే కులరహిత సమాజం ఏర్పడుతుంది. - డా॥ బి.ఆర్. అంబేడ్కర్

బ్యాంకులు, బహుజనులకు అప్పులు సరిగా ఇవ్వట్లేదు అనేది బహిరంగ రహస్యం,
స్నేహా మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ సొసైటీని గత 12 సం॥ల క్రితం స్థాపించి,
30 వేల కుటుంబాలకు ఆర్థిక పరమైన సేవలను అందిస్తూ..
డిపాజిట్ హోల్డర్లకు అధిక వడ్డీలను ఇస్తుంది.

SNEHA GROUP OF ORGANISATIONS 20 YEARS CELEBRATIONS

బహుజనులకు విజ్ఞప్తి
మన బ్యాంకుల్ని మనం నిర్మించుకున్నపుడే బహుజనుల
ఆర్థిక అభివృద్ధ జరుగుతుంది. బహుజన బ్యాంక్ నిర్మాణ క్రమంలో
మీరు స్నేహా మాక్స్‌లో సభ్యులుగా చేరి, మీకు తోచిన విధంగా డిపాజిట్ చేసి
అధిక వడ్డీని పొందుతూ మీ తోటి పేద బహుజనులకు సహరించండి.

స్నేహా పెన్షన్ స్కీమ్‌లో చేరండి
సంవత్సరానికి 11% వడ్డీ చొప్పున
ఒక లక్ష డిపాజిట్ పై రూ. 11,000/- పొందండి.
నెలవారి వడ్డీ కూడా పొందే సౌకర్యం.

మీ డిపాజిట్ 7 సం.లో రెట్టింపు

బహుజన బ్యాంకు నిర్మాణంలో భాగస్వామ్యంకై
రండి... కదలిరండి...!

జై ఫూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Sn. డా॥ కె. శివ భాగ్యారావు బహుజన IRS - vrs
ఫౌండర్ & ఛైర్మన్

సంప్రదించండి
హైదరాబాద్ 7660027682 7842106355
పొన్నూరు 998991763
విజయవాడ 9000621111
తిరుపతి 9440077239
విశాఖపట్నం 0891-2791205 7660027696

## శక్తి తెలిస్తే ఒత్తిళ్లు మాయం



అవరోధాలు ఎదురవ్వగానే కొందరు అంతులేని మానసిక ఒత్తిడికి గురవుతారు. దానికి కారణం ఆ అవరోధాల్ని అధిగమించడం తమ వల్ల కాదనుకోవడమే. అధిగమించడం అనేది చాలా కష్టమైనదిగా, ఒక్కోసారి అసాధ్యమైనదిగా అనుకోవడం మరో కారణం. అలా కాకుండా ఎంతటి అవరోధాన్నయినా అధిగమించే శక్తి ప్రతి ఒక్కరిలోనూ ఉంటుందని, అప్పటిదాకా నిక్షిప్తంగానే ఉన్నా అవసరం ఏర్పడినప్పుడు అది ప్రత్యక్షమవుతుందని తెలిసినప్పుడు ఒత్తిళ్లన్నీ మాయమై అన్నింటి కీ అతీతంగా విజయపథంలో సాగిపోతారంటున్నారు నిపుణులు. 'మానసిక ఒత్తిడి' ఇది ఎవరూ వినని కొత్త మాటేమీ కాదు. ఈ మాట ప్రతి రోజూ చెవ్వుల్లోనో, మనసులోనో ప్రతిధ్వనించేదే. అత్యధికుల్ని వేధిస్తున్న ఈ మానసిక ఒత్తిడి అసలు మూలాలేమిటి అంటే, ప్రశ్నంత సులువు కాదు సమాధానం చెప్పడం. నిజానికి సమాజానికి ఎన్ని కోణాలు ఉన్నాయో మానసిక ఒత్తిడికి కూడా అన్ని కోణాలున్నాయి. ఒకవేళ స్థూలంగా కాకుండా, సూక్ష్మంగా చెప్పుకోవాల్సి వస్తే మానసిక ఒత్తిళ్లకు రెండు ప్రధాన కారణాలు ఉంటాయి. ఎదురైన సవాలును ఎదుర్కొనే శక్తి లేకపోవడం ఒక కారణమైతే, ఆ శక్తి తనలో ఉండి కూడా లేదనుకోవడం మరో కారణం. ఆ శక్తి నిజంగానే లేకపోతే లేదనుకోవడం మామూలు విషయమే కావచ్చు. కానీ, శక్తి ఉండి కూడా కొందరు లేదని ఎందుకనుకుంటారు? ఎందుకంటే చాలాసార్లు ఆ శక్తిని వినియోగించే సందర్భం వచ్చే దాకా ఆ శక్తి తనలో ఉన్నట్లు తెలిసే అవకాశం ఉండదు కాబట్టి. అందుకే అంత శక్తి నాలో లేదులే అనుకుని, ఆ సవాలును ఎదుర్కోవడానికి గానీ, ఆ సంక్షోభాన్ని చేదించే ప్రయత్నం గానీ చేయరు. అందుకే ఒక అద్భుతమైన విజయాన్ని సాధించిన వారు "అంత శక్తి నాలో ఉందన్న విషయం ఆ విజయం నన్ను వరించేదాకా నాకే తెలియదు" అంటూ ఉంటారు. ఒకవేళ నిజంగానే అంతటి శక్తి లేకపోతే ఆ తర్వాతైనా ఆ శక్తిని సమకూర్చుకునే ప్రయత్నాలు చేయాలి.

**అఖండతలో అయోమయం**

శక్తి అనేది ఎప్పుడూ ఒక ప్రవాహంలా ఉండదు. పిల్ల కాలువల్నీ, చెరువుల్నీ, నదుల్నీ, సముద్రాల్ని సైతం జలమయం చేసే మహా ప్రక్రియ కూడా ఒక్కొక్క వాన చుక్కతోనే కదా మొదలవుతుంది. ఎంతో పెద్ద నదిని దాటే నావే అయినా ఒక్కొక్క అడుగే కదా ముందుకు సాగుతుంది. ఏ నావికుడైనా ఇంత చిన్న నౌకతో ఇంతటి సముద్రాన్ని ఎలా దాటేస్తాననుకుంటే కొంత దూరం వెళ్లి కూడా వెనక్కి తిరిగి వచ్చేస్తారు. దాటేది ఒక మహా సముద్రాన్ని సుమా అనుకున్న మరుక్షణమే ఎవరికైనా దడ పుట్టడం ఖాయం. ఆ వెంటనే తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురి కావడం ఖాయం. మనం వెళ్లే రహదారిని మైళ్ల కింద, కిలో మీటర్ల కింద, ఫర్లాంగుల కింద విడగొట్టుకున్నట్లే నదిని కొన్ని పాయలు పాయలుగా చూడాలి. అలా కాకుండా అఖండంగా చూస్తే ఏదైనా భయపెడుతుంది. భరించలేని మానసిక ఒత్తిడికి గురిచేస్తుంది. ఏ రాతి గుట్టనైనా ఎవరూ ఏకభిగిన అనుకున్న చోటికి తరలించలేరు. దాన్ని ముక్కలు ముక్కలుగా పగుల గొట్టి ఆ తర్వాత కట్టుడు రాయిగానో, కంకర గానో ఇసుక గానో మార్చి తీసుకు వెళతారు. గుట్టను నేల మట్టం చేయడం అన్నది దాన్ని ముక్కలుగా విడగొట్టడం ద్వారా సాధ్యం అవుతుందని గ్రహించినప్పుడు ధైర్యం వస్తుంది.

**పరిధి పెరగకపోతే...!**

ఇరుక్కుపోయిన భావన కూడా తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురిచేస్తుంది. పది పుస్తకాలు పట్టే సంచిలో 20 పుస్తకాలు పెట్టాలని వాటన్నిటినీ అందులోకి కుక్కాలని ప్రయత్నిస్తే ఏమవుతుంది? ఆ సంచి పిగిలిపోతుంది. దానికి లోలోపల గొణుక్కూ ఉండిపోవడం కాదు ఆ పుస్తకాలు అవలీలగా పెట్టే పెద్ద సంచీ ఏర్పాటు చేసుకోవాలి. అప్పుడింక సంచీ పిగిలిపోయే అవకాశమే ఉండదు. ఒక సమస్యను ఎదుర్కోవడానికి మన వద్దనున్న వ్యూహాలు, ప్రణాళికలు సరిపోవని అనిపించినప్పుడే మనసు ఒత్తిడికి గురవుతుంది. దిగులు, ఆందోళనా మొదలవుతాయి. నిజానికి ఆ స్థితిలో మరిన్ని వ్యూహాలు పన్నడంలో నిమగ్నమవ్వాలి. మరిన్ని పగడ్బందీ ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలి. దాంతో అప్పటిదాకా ఎంతో భారమనిపించినవి అత్యంత తేలిక గా అనిపిస్తాయి. మహా సంక్లిష్టమనిపించినవి ఎంతో సరళంగా అనిపిస్తాయి.

**కష్టాల భయంతోనే....**

అవరోధాలన్నా, కష్టాలన్నా చాలా మందికి ఎక్కడలేని భయం. ఈ భయమే చాలా మందిని మానసిక ఒత్తిడికి గురిచేస్తుంది. అయినా ఏ అవరోధాలూ లేని మార్గమేదైనా ఉంటుందా? ఒకవేళ ఏ ఒక్క అవరోధమూ లేని మార్గమేదైనా మీ ముందు ఉంటే అది మిమ్మల్ని ఏ తీరమూ చేర్చదనేది వాస్తవం. ఆ మార్గంలో నడిస్తే అంతిమంగా ఏం మిగులుతుంది? ఎన్ని వేల మైళ్లో నడిచి ఎడారిని చేరుకున్నట్లుగా ఉంటుంది. అవరోధాలు కొందరిని రెండు ముక్కలుగా నరికేస్తాయి. మరికొందరిని అవి జీవితపు శిఖరాగ్రాలుగా చేరుస్తాయి. ముక్కలైపోయిన వాళ్లంతా అవరోధాల్ని విధ్వంసకాలుగా భావించిన వారే. శిఖరాలకు చేరిన వారంతా అవరోధాల్ని గొప్ప అవకాశాలుగా భావించిన వారే. పర్వతారోహణ అనేది పర్వతం చెరికలుగా, పొరలు పొరలుగా ఉంటే సాధ్యమవుతుంది కానీ, పర్వతమంతా నునుపెక్కి ఉంటే జారిపడిపోవడమే కదా మిగిలేది? అవరో?ధం మనల్ని కూలదోస్తుందనుకుంటే ఎవరినైనా అది మనసు విపరీతమైన ఒత్తిడికి గురిచేస్తుంది. అలా కాకుండా అవరోధాలు విజయసోపానాలనుకుంటే, అవరోధాలు అద్భుతమైన స్ఫూర్తిని నింపుతాయి. అనంతమైన శక్తికి ఆలవాలం చేస్తాయి.

## ఒత్తిడిని జయిద్దాం

ఉదయం లేవడం.. గడియారాన్ని చూస్తూ తయారైపోవడం.. ట్రాఫికర్‌ను ఈదుకుంటూ ఆఫీసకు వెళ్లి పోవడం.. వర్క్ ప్రెషర్.. ఇంటికి రావడం.. ఇలా ఒత్తిడిలోనే జీవితం సాగిపోతుంటుంది. గజి'బిజీ లైఫ్'లో ఒత్తిడితోనే సావాసం చేస్తూ చిత్తవుతుంటారు. దైనందిన జీవితంలో రోజురోజుకు పెరిగిపోతున్న ఒత్తిడి అనారోగ్యానికి కారణం అవుతోంది. ఈ ఒత్తిడిని అధిగమించడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాం. మన జీవనశైలిలో చిన్న చిన్న మార్పులను స్వాగతిస్తే చాలు ఈ ఒత్తిడికి చెక్ పెట్టేయొచ్చు. పొద్దెక్కే వరకు పడుకోకుండా ఉదయాన్నే నిద్రలేచి వాకింగ్ చేయండి. ప్రతి రోజూ ఓ ఇరవై నిమిషాలు నడక సాగించండి. అది ఒంట్లో కెలోరీలు తగ్గించడమే కాదు.. మనసుపై కూడా సానుకూలమైన ప్రభావం చూపుతుంది. మంచి సంగీతం చెవులనే కాదు.. మనసునూ ఆహ్లాదపరుస్తుంది. మెదడు నుంచి పాజిటివ్ సంకేతాలు విడుదలయ్యేలా చేస్తుంది. ఇలా రోజూ సంగీతం వినడం వల్ల మీకు తెలియకుండానే ఒత్తిడిని జయించగలుగుతారు. ఇంటిలో పోరు.. ఆఫీసులో పని హెూరు.. ఈ రెండూ ఒత్తిడికి ప్రధాన కారణాలు. ఇంటి టెన్షన్స్ ఆఫీసుకు మోసుకెళ్లామా.. పనితనంలో తేడా వచ్చి బాస్‌తో చివాట్లు తప్పవు. ఆఫీసలోని ఇబ్బందులు ఇంటికి తీసుకొస్తే అంతే సంగతులు. సో.. ఎక్కడి టెన్షన్స్ అక్కడే వదిలేయండి. ఇలా కొన్ని రోజులు ఫాలో అయితే మీ పర్సనల్ లైఫ్ హాయిగా సాగిపోతుంది. ఆర్థిక ఇబ్బందులు ఒత్తిడిని అమాంతం పెంచేస్తాయి. ఎంత చెట్టుకు అంత గాలి అన్న సూత్రాన్ని పాటిస్తే మనీ మేనేజ్‌మెంట్ సరిగ్గా చేయగలుగుతారు. కొన్నాళ్లకు ఆర్థిక ఇబ్బందులను అధిగమించగలుగుతారు. దీంతో మనీ టెన్షన్స్ కూడా దూరమైపోతాయి. ఆవేశంలో, నిరుత్సాహంలో ఉన్నప్పుడు తీసుకునే నిర్ణయాలు సత్ఫలితాలను ఇవ్వవు. పైగా మీ మనసుపై ఒత్తిడిని పెంచేస్తాయి. ఇలాంటి సందర్భాలు ఎదురైనపుడు మనసుకు సర్ది చెప్పుకోండి. ఓ ఇరవై నిమిషాలు ఏ ఆలోచనలు పెట్టుకోకుండా ప్రశాంతంగా పడుకోండి. మీరు స్థిమితపడ్డారు అని అనుకున్నాక నిర్ణయాలు తీసుకోండి. ధ్యానం ఒత్తిడిని అధిగమించడానికి దివ్యౌషధంగా పని చేస్తుంది. అలాగని గంటల కొద్దీ ముక్కుమూసుకుని కూర్చోవాల్సిన పనిలేదు. రోజూ ఉదయం

## హస్‌నా జరూరీ హై..!



పెదాలపై విరబూసే నవ్వు గుండెలోని బాధను దూరం చేస్తుంది. కళ్లలో కనిపించే నవ్వు ఎదుటివారికి నేనున్నానని భరోసానిస్తుంది. ఎరుపెక్కిన బుగ్గల్లో కనిపించే నవ్వు.. కోటి ఆశలు చిగురించేలా చేస్తుంది. నాలుగు విధాల చేటని ఎవరన్నారోగాని, నవ్వు నలభైనాలుగు విధాలా మేలు చేస్తుందని ప్రాజ్ఞులు తీర్మానించారు. ఎందుకాలస్యం మనసారా నవ్వండి.

ఏదైనా మాట్లాడే ముందు శ్రీ రామచంద్రుడు మోములో చిరుదరహాసం వికసించేదట. నవ్వును మించిన భావ ప్రకటన లేదని పరిశోధకులు ఎప్పుడో తేల్చేశారు. మందహాసమైనా.. వికటాట్టహాసమైనా.. నవ్వులు రువ్విన ప్రతిసారీ మానసిక ఒత్తిళ్లన్నీ దూరమైపోతాయి. నవ్వడమే కాదు.. బోసి నవ్వుల బుజ్జాయిని చూసినా ఎదలోని వ్యథలన్నీ తీరిపోయిన భావన కలుగుతుంది.

**ఆరోగ్య హాసం..**

'చిలిపినవ్వుల నిను చూడగానే.. మనసు పొంగేను నాలోనే..' అన్న ఓ సినీకవి మాటల్ని శాస్త్రకారులు కూడా నిజమేనని నిర్ధారించారు. మనసారా నవ్వినా, మనసైన వారి నగుమోము చూసినా.. శరీరంలో ఒత్తిడి కలిగించే హార్మోన్లు బలహీనమవుతాయని కొన్ని పరిశోధనల్లో తేలింది. అదే సమయంలో రోగనిరోధక శక్తిని పెంచే సెల్స్ సంఖ్య కూడా పెరుగుతుందని వెల్లడైంది. అంతేకాదండోయ్, కిలకిల నవ్వులు చిలికినపుడు.. శరీరంలో ఎండార్ఫిన్లు విడుదలై నాడీవ్యవస్థను చైతన్య పరుస్తాయట. రక్తప్రసరణను కూడా ప్రభావితం చేసే శక్తి నవ్వుకు ఉంది. రక్తపోటు, గుండెకు సంబంధించిన సమస్యలు ఉన్నవారు.. నవ్వుతూ బతికితే ఆరోగ్యం మెరుగవుతుంది. అందుకే పార్కుల్లో, కార్పొరేట్ ఆఫీసుల్లో లాఫ్టర్ థెరపీకి అంతలా ఆదరణ పెరుగుతోంది.

**నవ్వులపాలు కావొద్దు..**

నవ్వమన్నాం కదా అని అసందర్భంగా పగలబడి నవ్వకండి. ఒక్కోసారి నవ్వులు ఊహించని ఉపద్రవాలు తీసుకొస్తాయి. మయసభలో ద్రౌపతి నవ్వు కురుక్షేత్ర సంగ్రామానికి దారితీసింది. రామపట్టాభిషేక సమయంలో లక్ష్మణుడు అకారణంగా నవ్వి శ్రీరాముడి ఆగ్రహానికి కారణమయ్యాడు. నవ్వులపాలు కాకుండా ఎంత నవ్వినా ఫర్వాలేదు. ఒక్కో నవ్వుకు ఒక్కో అర్థం ఉంటుందని గ్రహించండి. ఈ నవ్వులకు అర్థం వెతికే పనిలోనూ ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయి. మోనాలిసా మందహాసం వెనుక పరమార్థం కనుక్కోవడానికి ఇప్పటికీ రీసెర్చ్‌లు కొనసాగుతూనే ఉన్నాయి. మీ నవ్వుల వెనుక అర్థం ఎదుటివారిని అవహేళన చేయడమే అయితే ఆ హాసాన్ని పంటిబిగువునే అదిమిపెట్టండి. లేదూ.. దేవులపల్లివారు సెలవిచ్చినట్టు 'నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' అని ఫిక్సయితే ఎప్పుడైనా నవ్వుకోవచ్చు. ఏదేమైనా హస్నా జరూరీ హై అని మాత్రం మరచిపోకండి.


## రెండు గ్లాసుల బీరు.. గుండెకు మేలు!

మద్యపానం ఆరోగ్యానికి హానికరం.. టీవీల్లో, సినిమాహాల్లో మనకు తరచు వినిపించే.. కనిపించే నినాదాలు. కానీ, రోజూ రెండు గ్లాసుల బీరు అంటే సుమారు 290 మిల్లీలీటర్ల బీరు మన గుండెకు మంచిదని కొత్త అధ్యయనం చెబుతోంది! హార్వర్డ్ మెడికల్ యూనివర్సిటీ పరిశోధకులు 15 వేల మంది మందుబాబులపై (మహిళలు కూడా) అధ్యయనం చేశారు. వారానికి ఏడు డ్రింకులు, 7-14, 14-21, 21పైన డ్రింకులు చేసే 45-64 ఏళ్ల వయసున్న వారిపై అధ్యయనం చేశారు. అయితే యుక్త వయసు నుంచి నడివయసు వారి వరకు ఏడు డ్రింకుల తీసుకునే వారిలో గుండె జబ్బుల ప్రమాదం 20 శాతం తక్కువని తేలింది. అదే ఎక్కువ డ్రింకులు తీసుకున్న వారిలో 1,271 మంది పురుషులు, 1237 మహిళలు గుండె జబ్బుల బారిన పడ్డారని శాస్త్రవేత్తలు గుర్తించారు. అందుకే రోజు రెండు గ్లాసుల బీరు తీసుకుంటే గుండెకు ముప్పు తక్కువని చెబుతున్నారు.

## ఆస్పిరిన్‌తో మేలెవరికి?

అమెరికాకు చెందిన ప్రివెంటివ్ సర్వీసెస్ టాస్క్ ఫోర్స్ వారు ఆస్పిరిన్ మాత్రలకు సంబంధించి ఇటీవల మరో కొత్త ప్రతిపాదన చేశారు. గుండెపోటు, పక్షవాతాలకు గురి కాకుండా ఉండడానికి 50 - 59 ఏళ్ల మధ్య వయసున్న వారు తక్కువ మోతాదులో రోజూ ఆస్పిరిన్ మాత్రలు వేసుకోవడం మంచిదే అంటున్నారు. ముఖ్యంగా గుండెపోటుకు గురయ్యే ప్రమాదానికి చాలా దగ్గరగా ఉన్నవారికి ఈ మాత్రలు ఎంతో అవసరమని చెబుతున్నారు. ఈ తక్కువ మోతాదు ఆస్సిరిన్ 50 లోపు వయస్కులకు , అలాగే 70 ఏళ్లకు పైబడిన వారికి పెద్దగా ఉపయోగపడక పోవచ్చునంటూ వ్యాఖ్యానించారు. అయితే 60 ఏళ్ల వయస్కుల్లో గుండె పోటు, పక్షవాతం రాకుండా ఉంచడంలో ఇవి ఉపయోగపడవచ్చు కాకపోతే ఆ ప్రయోజనం కూడా చాలా పరిమితమే.

# డిప్రెషన్‌కు గుడ్‌బై



డిప్రెషన్‌కు చికిత్స ఉంటుందా? ఈ సందేహం చాలా మందిలో ఉంటుంది. పరిస్థితులు బాగుపడితే తప్ప ఈ డిప్రెషన్ పోదు అనుకుంటూ చాలా మంది కాలం వెళ్లదీస్తూ ఉంటారు. దీనివల్ల సమస్య మరింత జటిలం అవుతుంది. మరిన్ని సమస్యలకు దారితీస్తుంది. అయితే హెూమియో చికిత్స తీసుకోవడం ద్వారా డిప్రెషన్ నుంచి, మానసిక సమస్యల నుంచి సులభంగా బయటపడవచ్చంటున్నారు ప్రముఖ హెూమియో వైద్య నిపుణులు డా. రవికిరణ్.

ప్రతీ రంగంలోనూ పోటీ, పరుగెత్తకపోతే ఎక్కడ వెనుకబడిపోతామోననే భయం, ఉరుకుల పరుగుల జీవితం ఇదీ ప్రస్తుత జీవనవిధానం. ఓటమిని ఎదుర్కొనే ధైర్యం మచ్చుకైనా ఉండదు. ఎవరిని చూసినా ఏదో తెలియని వెలితితో ఉంటారు. దీనికంతటికీ కారణం అభద్రత, అసంతృప్తి. ఆధునిక సమాజంలో, నగరాల్లో నివసించే వారిలో ఇది మరింత ఎక్కువనడంలో సందేహం లేదు. చాలా మంది తమకు తాముగా సమస్యలు కొనితెచ్చుకుని డిప్రెషన్‌లోకి కూరుకుపోతున్నారు. ఈ మానసిక వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందనడంలో సందేహం లేదు.

**డిప్రెషన్‌కు లోనయితే...**

వ్యక్తి బయపడినపుడు హావభావాలు మారిపోతాయి. కొన్ని లక్షణాల ఆధారంగా వ్యక్తి భయపడుతున్నాడనే విషయాన్ని తెలుసుకోవచ్చు. నోట్లో తడి ఆరిపోతుంది. నాలుక పిడచ కడుతుంది. ఛాతీలో నొప్పి వస్తుంది. విరేచనాలు అవుతాయి. మూత్రం ఎక్కువగా వస్తుంది. తల తిరుగుతుంది. ఆహారం తీసుకోవడానికి ఇబ్బంది అవుతుంది. నిద్ర పట్టదు. ఏకాగ్రత దెబ్బతింటుంది. చికాకు, కోపం వస్తాయి. ఈ లక్షణాలన్నీ మనిషిని కుంగదీస్తాయి. కుటుంబ సమస్యలకు దారితీస్తాయి.

**కారణాలెన్నో...**

మానసిక సమస్యలతో బాధపడే వారి సంఖ్య ఇప్పుడు తక్కువేం కాదు. దీనికి అనేక కారణాలున్నాయి. ముఖ్యంగా సంఘంలో అభద్రతా భావం పెరగడం, ఉపాధి అవకాశాలు సన్నగిల్లడం, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, లైంగిక సమస్యలు, పని ఒత్తిడి, పరస్పర అవగాహన లోపించడం వంటివి వ్యక్తిలో భయం పెరగడానికి తద్వారా డిప్రెషన్‌లోకి జారుకోవడానికి కారణాలవుతున్నాయి. యువత తర్వాత ఎక్కువగా డిప్రెషన్‌కు గురయ్యేవారిలో విద్యార్థులు ఉంటున్నారు. దీనికి సామాజికాంశాలే కారణాలు. తమ పిల్లలు ఉన్నత స్థానాలను అందుకోవాలనే కోరికతో ఒత్తిడి తెస్తున్నారు. పాఠశాలల్లో స్థాయికి మించిన కోర్సులను చదువమని ఒత్తిడి పెడుతున్నారు. ఫలితంగా ర్యాంకుల పోటీలో భంగపడ్డ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇవన్నీ ఆత్మవిశ్వాసం కోల్పోవడానికి దారితీస్తున్నాయి.

**చికిత్స**

డిప్రెషన్ మూలంగా మదిలో ఆలోచనలు సుడులు తిరుగుతుంటాయి. చికాకు ఉంటుంది. నిద్రపట్టదు. దీని ప్రభావం జీర్ణవ్యవస్థపై పడుతుంది. గ్యాస్ట్రిక్ సమస్యలు వస్తాయి. ఈ సమస్యలు పరిష్కరించాలంటే ముందు వ్యక్తి మానసిక స్థితిని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. అతని ఆలోచనా విధానాలను ఓపికగా వినాలి. విమర్శలకన్నా ప్రోత్సాహం అవసరం. అతని మీద అతనికి నమ్మకం కలిగించేలా కౌన్సెలింగ్ చేయాలి. అతిగా మందులు వాడటం కన్నా రోగి వ్యవహరించే తీరు, ఓర్పు, నేర్పు, సహనం పరీక్షించాలి. మానసిక స్థితిపై ఆధారపడి పనిచేసే చికిత్సా విధానం ఉపయోగకరంగా ఉంటుంది. ఈ తరహా వైద్య విధానం హెూమియోపతి వల్లే సాధ్యమవుతుంది. మానసికంగా బాధపడుతున్న వ్యక్తులను దారిలో పెట్టడమే కాదు, అనుకోకుండా వచ్చిన దురలవాట్లను కూడా మాన్పించడం ఈ వైద్య విధానం వల్ల సాధ్యమవుతుంది.

**హెూమియో మందులు**

ఆర్సెనిక్ అల్బ్ : ఎపడూ భయపడే వ్యక్తులు, ఆత్మహత్య చేసుకునే ఆలోచనలు వచ్చే వాళ్లు ఈ మందు తీసుకోవచ్చు. ఆహారం జీర్ణం కాని వారికి ఈ మందు మేలు.

ఇగ్నిషియా : ఘర్షణ వల్ల మానసికంగా కుంగిపోయే వ్యక్తులు, ప్రతి చిన్న విషయానికి బాధపడే స్వభావం ఉన్నవాళ్లకు ఇది బాగా పనిచేస్తుంది. మానసికంగా కుంగిపోయే స్త్రీలకు ఇది మంచి మందు.

స్లాఫి సాగ్రియా : అస్థిరమైన ఆలోచనలతో మధనపడేవాళ్లు, ఊహాప్రపంచంలో బతికేవాళ్లు, ఎదుటివాళ్ల కళ్లలోకి సూటిగా చూసి మాట్లాడలేని స్వభావం ఉన్న వ్యక్తుల డిప్రెషన్ తగ్గించేందుకు ఇది తోడ్పడుతుంది.

ఓపియం : నిద్రలేమి సమస్యతో బాధపడేవాళ్లకు ఇది దివ్యౌషధం. గాఢమైన నిద్ర కాకుండా, శరీరానికి కావల్సిన మేర నిద్రపట్టేట్టు చేస్తుంది.

హైసోస్టిమా : అనవసర ఆలోచనలతో నిద్రపట్టక, మానసిక ఒత్తిడికి గురయ్యే వాళ్లు ఈ మందు వాడి ప్రయోజనం పొందవచ్చు.

కాలిఫస్ : మానసిక ఒత్తిడితో బాధపడుతున్న వ్యక్తి ఈ మందు తీసుకుంటే ఉపయోగకరంగా ఉంటుంది.

డిప్రెషన్‌కు లోనవుతున్న వారు నిర్లక్ష్యం చేయకుండా అనుభవజ్ఞులైన

## బలవర్ధక ఆహారమే డిప్రెషన్‌కు మందు


మానసిక స్థితికి మూలం మన ఆలోచనలు, మన భావోద్వేగాలే కారణమనుకుంటాం. వాస్తవానికి అ[illegible]తీసుకునే ఆహారమేనని నేవర్రా యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ అల్మొడెనా విల్లేగాస్ బృందం జరిపిన పరిశోదనలో బయటపడింది. దృఢమైన శరీరంలోనే ధృడమైన మనసు ఉంటుందనే ఒక సాధారణ నానుడి అంతకు ముందునుంచే ఉన్నా... ఆ విషయం మరింత లోతుగా, స్పష్టంగా అన్నింటినీ మించి శాస్త్రీయమైన ఆధారాలతో ఆ విషయం బయటపడింది. మానసిక స్థితిని ప్రభావితం చేయడంలో ప్రత్యేకించి తీవ్రమైన కుంగుబాటు (డిప్రెషన్)తో ఉన్నవారి మీద ఆహారం ప్రభావం ఎలా ఉంటుందో ఈ స్పానిష్ పరిశోధనలు వెల్లడి చేశాయి. ఆహారంలో ఉండే ఫాట్స్, ఆలివ్ నూనె లాంటి మోనో సాచురేటెడ్ ఫ్యాట్స్ సెరటోనిన్ అనే న్యూరోట్రాన్స్‌మిటర్ హార్మోను ఉత్పత్తి చేయడంలో కీలక పాత్రను పోషిస్తున్నట్లు అధ్యయనాలు చెబుతున్నాయి. నాడీ కణాలను, మెదడులోని రిసెప్టార్ల మధ్య బంధాన్ని కుదుర్చడంలో సెరటోనిన్ హార్మోన్ బాగా తోడ్పడుతుంది. అంతే కాదు మూడ్‌ను, కోపాన్ని, ఉద్రేకాన్ని, కొన్ని గ్రాహక ప్రక్రియల్ని, చివరికి ఆకలిని క్రమబద్ధం చేయడంలో సెరటోనిన్ బాగా తోడ్పడుతుంది. సెరటోనిన్ హార్మోన్ కొన్నిసార్లు మెలటోనిన్‌గా మారుతుంది. ఇది మంచి నిద్ర రావడానికి దోహదం చేస్తుంది. మంచి యాంటీ డిప్రెసెంట్‌గా కూడా బాగా పనిచేస్తుంది. నరాల లోపలి పొర కొవ్వు పదార్థాలతో నిర్మితమై ఉంటుంది. అందువల్ల మనం తీసుకునే కొవ్వు పదార్థాల నాణ్యత క చ్చితంగా ఆ నరాల పొరను దృఢపరుస్తుంది. శరీర వ్యవస్థ, న్యూరో ట్రాన్స్‌మీటర్ల వ్యవస్థ మనం తీసుకునే విటమిన్ల మీదే ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. విటమిన్ బి-6, ఫొలేట్ అనేవి కూరగాయలు, పండ్లు, నట్స్‌లల్లో, చిక్కుడు దాన్యాలల్లో విరివిగా దొరుకుతాయి. ఇవి ఆరోగ్యవంతమైన సెరటోనిన్‌ను



పెంచుతాయి. పాల ఉత్పత్తులు, కోళ్లు, అరటిపండ్లు, ఓట్లు, వీటిలో ఉండే కొవ్వు పదార్థాల్లో దొరికే పోషకాలు ట్రిప్టోఫాన్‌లుగా మారతాయి. ఆ తర్వాత అవే సెరటోనిన్‌గా రూపాంతరం చెందుతాయి. పరిశీలిస్తే మానసిక రుగ్మతలతో బాధపడే ఎక్కువ మందిలో ఫొలేట్ తక్కువగా ఉండడం గమనిస్తాం. ఈ స్థితిలో సెరటోనిన్ పరిమాణం తగ్గడం మనం గమనిస్తాం. అయితే బి-విటమిన్, ఫోలిక్ యాసిడ్ డిప్రెషన్‌కు విరుగుడుగా జీవనక్రియల్ని ఉత్తేజితం చేయడంలో ఉపయోగపడుతుంది. బలవర్ధక ఆహారం రక్తనాళాల పనితీరును పెంచుతుంది. వాటిలో వాపులకు అవకాశం లేకుండా చేసి గుండె జబ్బులను నిరోధిస్తుంది. ఆక్సిజన్ సంబంధిత కారణాలతో కణ విధ్వంసం జరగకుండా చేయడం వల్ల డిప్రెషన్‌కు తావులేకుండా పోతుంది.

# ఆరోగ్యానికి పెళ్లే కీలకం

పెళ్లికి, ఆరోగ్యానికి, ఆయుర్దాయానికి అవినాభావ సంబంధం ఉందని డాక్టర్లు చెబుతున్నారు. జీవితంలో పెళ్లి చేసుకోనివారు 60 ఏళ్లకు మించి బతకడం లేదని అమెరికా డ్యూక్ యూనివర్సిటీ మెడికల్ సెంటర్‌కి చెందిన డాక్టర్ ఐలెన్ సీగ్లర్, ఆయన సహచరులు ఒక అధ్యయనం ద్వారా వెల్లడించారు. ముఖ్యంగా నడివయసులో అర్ధాంగి లేకపోతే మాత్రం అర్ధాయుష్షులు కాక తప్పడం లేదని డాక్టర్ సీగ్లర్ చెప్పారు. నలభయ్యేళ్ల నుంచి 60 ఏళ్ల లోపు వారిలో చాలామందికి ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరుగుతుంది. వారిలో ధైర్యం సన్నగిలే సమయం అది. అటువంటి సమయంలో జీవిత భాగస్వామి పక్కనుంటే, ఆ ధైర్యానికి, ఆత్మవిశ్వాసానికి కొరత ఉండదు. అటువంటి సమయంలో ధైర్యంగా ఉండగలిగితే, ఆ తరువాత ఆరోగ్యానికి ఢోకా ఉండదని వారు అభిప్రాయపడుతున్నారు. 40-60 ఏళ్ల మధ్య వివాహితులుగా ఉన్నవారు, వివాహం కానివారు అనే రెండు వర్గాలుగా విభజించి, వందలాది మంది మీద వా రు అధ్యయనం జరిపారు. జీవితంలో అసలు పెళ్లే చేసుకోనివారి ఆరోగ్యాలను కూడా వారు ప్రత్యేకంగా పరిశీలించారు. వారిలో గుండె జబ్బులు, రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక అనారోగ్యాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు వారి పరిశీలనలో తేలింది. పెళ్లి విఫలమైనవారి కన్నా పెళ్లి విజయవంతం అయి, నడి వయసులో చక్కగా కుటుంబ జీవితం గడుపుతున్నవారిలో అనారోగ్య సమస్యలు తగ్గి, ఆయుర్దాయం పెరుగుతున్నట్టు కూడా వారు చెప్పారు. పెళ్లి విఫలమైనవారిలో నడి వయసు దాకా వచ్చిన వారి సంఖ్య కూడా తక్కువగానే ఉందని తెలిసింది. మధ్యలో విడాకుల ద్వారా విడిపోయినవారు, నడి వయసు కూడా రాక ముందే జీవిత భాగస్వామిని కోల్పోయినవారు, విభేదాలలో మునిగి తేలుతున్నవారు కూడా దీర్ఘకాలం బతకడం లేదని, పైగా తరచూ ్ర గురవుతున్నారని సీగ్లర్ వివరించారు. దీర్ఘాయుర్దాయాన్ని అనుభవిస్తున్నవారిలో 99 శాతం మంది వివాహం చేసుకున్నవాళ్లే. ముఖ్యంగా నడివయసులో జీవిత భాగస్వామి పక్కన ఉండడం ఆరోగ్యానికి, ఆయుర్దాయానికి చాలా అవసరంగా కనిపిస్తోందని కూడా ఆయన తెలపారు. యవ్వనం నుంచి నడి వయసులోకి ప్రవేశిస్తున్నప్పుడు లేదా నడివయసు నుంచి వృద్ధాప్యంలోకి ప్రవేశిస్తున్నప్పుడు, మనోధైర్యం దివ్యమైన ఔషధంలా పనిచేస్తుంది. జీవిత భాగస్వామి సాహచర్యం మనసుకు ధైర్యం ఇవ్వడమే కాకుండా, శరీరంలో జవసత్వాలను నింపుతుంది. దీన్ని బట్టి చూస్తే జీవితంలో పెళ్లి పాత్ర చాలా కీలకంగా కనిపిస్తోంది. నడివయసులో అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు డాక్టర్లు తప్పనిసరిగా రోగిని వైవాహిక స్థితిగతుల గురించి ప్రశ్నించి తెలుసుకోవాల్సి ఉంటుందని డాక్టర్ సీగ్లర్ తెలిపారు. పెళ్లయినవారు గుండెపోటు రెండుసార్లు వచ్చినా తట్టుకోగలుగుతారు. కానీ, జీవిత భాగస్వామి లేనివారు ఒకసారి గుండెపోటుకు గురయినా బతకడం కష్టం అవుతుంది. "అసలు కుటుంబ జీవితమే ఆరోగ్యానికి మొదటి సోపానం" అని ఫార్ చెప్పారు. "ఒంటరి జీవితం గడిపేవారు తొందరగా కుప్పకులుతారు. జంటగా ప్రయాణించేవారు ఆరోగ్యంగా జీవితాన్ని కొనసాగిస్తారు" అని ఆయన వివరించారు. నడివయసులోనూ లైంగిక సంబంధాలను ఉత్సాహంగా కొనసాగించగలిగినవారు అనేక మొండి వ్యాధులకు అతీతంగా బతకగలుగుతారని, ఒకవేళ ఇతర కారణాల వల్ల అనారోగ్యాల బారినపడి ఉన్నప్పటికీ, వారిలో రోగ నిరోధక శక్తి కూడా ఎక్కువగానే ఉంటుందని ఆయన తెలిపారు. సరైన జీవిత భాగస్వామిని ఎన్నుకున్నవారు ఆరోగ్యానికి, ఆయుర్దాయానికి సందేహించాల్సిన అవసరం ఉండదు. ప్రతి వ్యక్తి జీవితంలోనూ పెళ్లి, సరైన జీవిత భాగస్వామి, సజావైన లైంగిక జీవితం ఉన్నవారికి రోగ భయం లేని దీర్ఘాయువు తప్పదని ఫార్ చెప్పారు. అర టే వివాహ బంధం కంటే, వ్యక్తిగత బంధం చాలా ముఖ్యం. సరైన వివాహ జీవితం మానసిక ఒత్తిడికి సరైన విరుగుడు. దాంపత్య జీవితాన్ని చక్కగా గడుపుతున్నవారిలో వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది. ఆరోగ్యపరంగానే కాక, ఆర్థికంగా, సామాజికంగా కూడా ఉన్నత స్థాయికి చేరుకోవడానికి చక్కని వైవాహిక జీవితం సోపానం అవుతుంది. అందువల్ల సరైన జీవిత



భాగస్వామిని ఎంచుకోవడంపై యువతీ యువకులు సరైన శ్రద్ధ చూపించాల్సి ఉంటుందని ఈ అధ్యయనవేత్తలు చెబుతున్నారు. బ్రిటన్, ఫ్రాన్స్‌ల్లో విడాకుల సంఖ్య ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోతుండడంతో వైద్య నిపుణులు 'జీవితంలో వైవాహిక జీవిత ప్రాధాన్యం' మీద అనేక ప్రతిష్ఠాత్మక సంస్థలతో అధ్యయనాలు జరిపిస్తున్నాయి. ఈ అధ్యయనాల నివేదికలను ఆన్‌లైన్ ద్వారానే కాకుండా పుస్తకాల రూపంలో కూడా ప్రజల్లోకి పంపించడం జరుగుతోంది. ఆనందంగా, ఆరోగ్యంగా దీర్ఘకాలం బతకడానికి వైవాహిక జీవితం ఎంత అవసరమో చెబుతున్న ఈ నివేదికలు, కౌన్సెలింగ్ కేంద్రాలకు, ఫ్యామిలీ కోర్టులకు కూడా ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి.

# స్పెషల్ ఫ్లైట్లో రజనీకాంత్



సూపర్ స్టార్ రజనీకాంత్ అమెరికా బయల్దేరారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక విమానంలో శనివారం ఉదయం ప్రయాణమయ్యారు. రెగ్యులర్ మెడికల్ చెకప్ కోసమే రజనీ యూఎస్ వెళ్లినట్టు తెలుస్తోంది. 14 సీట్ల కెపాసిటీ కలిగిన విమానం చెన్నై విమానాశ్రయం నుంచి గాల్లోకి ఎగిరింది.ప్రస్తుత కరోనా కండీషన్లో విదేశీ ప్రయాణాలపై ఆంక్షలు ఉన్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రత్యేక విమానంలో బయల్దేరారు. యూఎస్ వెళ్లడానికి కొన్ని రోజుల కిందటే సిద్ధమైన రజనీ.. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి కోసం వేచిఉన్నట్టు సమాచారం. పర్మిషన్ వచ్చినందువల్ల ఇవాళ ప్రయాణమైనట్టు తెలుస్తోంది.2016 మే నెలలో అమెరికాలో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు రజనీ. ఆ తర్వాత ప్రతీ సంవత్సరం రెగ్యులర్ చెకప్ కోసం వెళ్తున్నారు. ఇప్పుడు కూడా ఇదేవిధంగా బయల్దేరినట్టు తెలుస్తోంది. ఇవాళ వెళ్లిన తలైవా.. తిరిగి జులై 8న ఇండియా రానున్నారు.ఇప్పటికే.. అల్లుడు ధనుష్ కూతురు అమెరికాలో ఉన్నారు. ఓ హాలీవుడ్ చిత్రంలో ధనుష్ నటిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అక్కడికి వెళ్తున్న రజనీ.. హెల్త్ చెకప్ తర్వాత కొన్ని రోజులు అక్కడే ఉండి రిలాక్స్ అయిన తర్వాత తిరిగి రానున్నారు.ఇదిలాఉండగా.. రజనీ అప్ కమింగ్ మూవీ 'అన్నాత్తే' ఆల్మోస్ట్ పూర్తయింది. ఇందులో రజనీ పార్ట్ మొత్తం కంప్లీట్ అయ్యింది. కొంత భాగమే బ్యాలెన్స్ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ చిత్రాన్ని వచ్చే దీపావళి సందర్భంగా రిలీజ్ చేయబోతున్నారు.

# 'మహర్షి' 10వ సారికి అరుదైన ఘనత




సూపర్ స్టార్ మహేష్ బాబు.. వంశీ పైడిపల్లి కాంబోలో వచ్చిన చిత్రం మహర్షి. మహేష్ బాబుకు ఇది 25వ సినిమా అవ్వడంతో ప్రత్యేకంగా ఉండాలని మొదటి నుండి అభిమానులు కోరుకున్నారు. అన్నట్లుగానే వంశీ పైడిపల్లి ఒక మంచి సబ్జెక్ట్ తో మహర్షి సినిమాను తెరకెక్కించాడు. 2019 లో వచ్చిన మహర్షి సినిమా మంచి రెస్పాన్స్ ను దక్కించుకోవడంతో పాటు ఇటీవల ప్రకటించిన జాతీయ అవార్డుల జాబితాలో కూడా నిలిచింది. మహర్షి సినిమా ను ఇప్పటికే జెమిని టీవీలో పలు సార్లు టెలికాస్ట్ చేశారు. ఇటీవల పదవ సారి జెమిని వారు మహర్షి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చారు.మహర్షి సినిమా 10వ సారి టెలికాస్ట్ కు దాదాపుగా 8 రేటింగ్ రావడం అందరికి ఆశ్చర్యం కలిగిస్తుంది. 9వ సారి కేవలం 5 రేటింగ్ వచ్చింది. అంతకు ముందు కూడా పెద్దగా రేటింగ్ వచ్చింది లేదు. కాని పదవ సారికి ఈ స్థాయి రేటింగ్ రావడం రికార్డుగా చెప్పుకోవచ్చు. ఇన్ని సార్లు టెలికాస్ట్ అయిన తర్వాత కూడా మళ్లీ అంత మంది చూడటం అరుదైన ఘటనగా చెప్పుకొవచ్చు. మహర్షి సినిమా పదవ సారి టెలికాస్ట్ అయిన సమయంలో ఇతర ఛానెల్స్ లో మంచి సినిమాలు ఏమీ లేక పోవడం ఒక కారణం కాగా మహర్షి సినిమాకు ఆ స్టామినా ఉందంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.మహేష్ బాబు మహర్షి రేటింగ్ ను ప్రస్తుతం అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్డింగ్ చేస్తున్నారు. ఇక మహేష్ బాబు ప్రస్తుతం పరశురామ్ దర్శకత్వంలో సర్కారు వారి పాట చిత్రం చేస్తున్నాడు. సర్కారు వారి పాటతో పాటు మరో వైపు త్రివిక్రమ్ మూవీ కూడా చేసేందుకు సిద్దం అవుతున్నాడు. మహేష్ బాబు గత చిత్రాలు అతడు.. ఖలేజా ఇంకా పలు సినిమాలు కూడా బుల్లి తెరపై ఇలాంటి ఎన్నో రికార్డులను దక్కించుకున్నాయి. బుల్లి తెర పై మహేష్ బాబు ప్రతి సినిమా కూడా చాలా స్పెషల్ గా నిలుస్తుందనడంలో సందేహం లేదు.

# ఇటలీ వీధుల్లో 'ఖిలాడి' అదిరిపోయే ఛేజింగ్ సీక్వెన్స్..!




క్రాక్' సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న మాస్ మహారాజా రవితేజ.. ఇప్పుడు రెట్టింపు ఉత్సాహంతో "ఖిలాడి" చిత్రానికి వర్క్ చేస్తున్నారు. 'రాక్షసుడు' ఫేమ్ రమేష్ వర్మ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రంలో రవితేజ డ్యూయల్ రోల్ పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ - ఫస్ట్ గ్లిమ్స్ - టీజర్ మంచి స్పందన తెచ్చుకోవడమే కాకుండా.. ఇదొక హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ అనే విషయాన్ని స్పష్టం చేసాయి.సౌత్ ఇండస్ట్రీలోని నలుగురు టాప్ ఫైట్ మాస్టర్లు రామ్-లక్ష్మణ్ మరియు అన్బు-అరివు మాస్టర్స్ 'ఖిలాడి' చిత్రానికి యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. చిత్ర యూనిట్ కరోనా సెకండ్ వేవ్ ప్రభావానికి ముందు ఇటలీలో భారీ యాక్షన్ సీక్వెన్సెస్ షూట్ చేసి తిరిగొచ్చారు. హై ఇంటెన్సిటీ యాక్షన్ ఎలివేటెడ్ లొకేషన్స్ లో పవర్ ఫుల్ యాక్షన్ సీన్స్ ని ట్రెయిన్డ్ హాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రాఫర్స్ తో చిత్రీకరించారని తెలుస్తోంది.తాజాగా 'ఖిలాడి' ఇటలీ షెడ్యూల్ లో షూట్ చేసిన యాక్షన్ సీన్ కు సంబంధించిన ఓ చిన్న వీడియో క్లిప్ ను చిత్ర బృందం సోషల్ మీడియాలో షేర్ చేశారు. రవితేజ పాల్గొన్న ఈ బైక్ ఛేజింగ్ సీక్వెన్స్ క్లిప్ చూస్తే ఇందులో హాలీవుడ్ స్థాయి యాక్షన్ ని చూడబోతున్నామని అర్థం అవుతోంది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.కాగా 'ఖిలాడి' చిత్రంలో రవితేజ సరసన మీనాక్షి చౌధరి - డింపుల్ హయతి హీరోయిన్లుగా నటిస్తున్నారు. యాక్షన్ హీరో అర్జున్ కీలక పాత్రలో కనిపిస్తుండగా.. అనసూయ - ముఖేష్ రుషి - వెన్నెల కిషోర్ - రావు రమేష్ - మురళీ శర్మ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. రాక్ స్టార్ దేవిశ్రీప్రసాద్ సంగీతం సమకూరుస్తున్నారు. సుజిత్ వాసుదేవ్ మరియు జి.కె. విష్ణు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. పెన్ స్టూడియోస్ జయంతీలాల్ గడ సమర్పణలో హవీష్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సత్యనారాయణ కోనేరు ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు.

# శేఖర్ కమ్ముల సార్ తో పనిచేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉంది: ధనుష్




పాన్ ఇండియా స్టార్ ధనుష్ - సెన్సిబుల్ అండ్ సక్సెస్ ఫుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల కాంబినేషన్ లో ఓ ప్రాజెక్ట్ తెరకెక్కనున్న విషయం తెలిసిందే. ఇద్దరు జాతీయ అవార్డు గ్రహీతలు కలిసి వర్క్ చేయనున్న ఈ చిత్రాన్ని సోనాలి నారంగ్ సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్ పై రూపొందించనున్నారు. నారాయణ్ దాస్ నారంగ్ - పి.రామ్మోహన్ రావు నిర్మాతలుగా వ్యవహరించనున్నారు. దివంగత సునీతా నారంగ్ జయంతి సందర్భంగా నిన్న శుక్రవారం అధికారికంగా ఈ చిత్రాన్ని ప్రకటించారు. త్రిభాషా చిత్రంగా తెలుగు తమిళం హిందీలో భారీ స్థాయిలో తెరకెక్కనుందని చిత్ర నిర్మాణ సంస్థ తెలిపింది.ధనుష్ - శేఖర్ కమ్ముల అరుదైన కాంబోలో క్రేజీ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రకటన రావడంతో నిన్నటి నించి ఫిలిం సర్కిల్స్ లో సోషల్ మీడియాలో ఇదే హాట్ టాపిక్ అయింది. ఈ నేపథ్యంలో శేఖర్ కమ్ముల - నారాయణ్ దాస్ కె నారంగ్ - పుస్కర్ రామ్ మోహన్ రావులతో కలిసి పనిచేస్తున్నందుకు ఎగ్జైటింగ్ గా ఉందని హీరో ధనుష్ అన్నారు. "నేను ఆరాధించే దర్శకులలో ఒకరైన శేఖర్ కమ్ముల సార్ తో కలిసి పనిచేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ త్రిభాషా చిత్రం కోసం ఎస్వీసీఎల్ఎల్పీ బ్యానర్ లో నారాయణ దాస్ నారంగ్ మరియు రామ్మోహన్ రావుతో చేతులు కలపడానికి సంతోషిస్తున్నాను. దీని కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను" అని ధనుష్ ట్వీట్ చేశాడు.కాగా ధనుష్ తెలుగులో నటిస్తున్న తొలి స్ట్రైయిట్ మూవీ ఇదే కావడం విశేషం. ప్రతిష్టాత్మకంగా తెరకెక్కనున్న ఈ చిత్రం కోసం వివిధ భాషలకు సంబంధించిన బిగ్ స్టార్స్ మరియు అత్యున్నత సాంకేతిక బృందంతో మేకర్స్ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఈ ఏడాది ఎప్పుడైనా సెట్స్ పైకి వెళ్లే అవకాశం ఉంది. దీనికి సంబంధించిన ఇతర వివరాలు తరువాత వెల్లడించబడతాయి.

# రెండు పెగ్గులు వేసి నటించిన సూపర్ స్టార్



బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ తన సినిమాల పట్ల ఎంత శ్రద్ద తీసుకుంటాడో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. పదుల కేజీల బరువు తగ్గడం.. పెరగడం నుండి మొదలుకుని లుక్ వరకు నెలలకు నెలలు వర్కౌట్ లు హోం వర్క్ లు చేసి మరీ సినిమాలు చేస్తూ ఉంటాడు. అంతగా కష్టపడుతాడు కనుక అమీర్ ఖాన్ సూపర్ స్టార్ అయ్యాడు అనడంలో సందేహం లేదు. వరుస సక్సెస్ లతో దూసుకు పోతున్న అమీర్ ఖాన్ బాలీవుడ్ కు వంద కోట్ల ను పరిచయం చేశాడు. ఆ తర్వాత కూడా వరుసగా వందల కోట్ల సినిమాలను కూడా అందించాడు. ఈయన నటించిన దంగల్ సినిమా బాహుబలి 2 ను మించి వసూళ్లు రాబట్టింది.పాత్ర కోసం అమీర్ ఖాన్ పడే తాపత్రయం ఎలాంటిదో ఈ చిన్న సంఘటన ఆధారంగా తెలుసుకోవచ్చు. దిగ్గజ దర్శకుడు రాజ్ కుమార్ హిరాని దర్శకత్వంలో రూపొందిన త్రి ఇడియట్స్ సినిమా లో అమీర్ ఖాన్ నటించాడు. ఆ సినిమాలోని ఇద్దరు స్నేహితులతో కలిసి హీరో పాత్ర తాగే సన్నివేశం ఉంటుంది. ఆ సమయంలో అమీర్ ఖాన్ నిజంగా తాగి యాక్టింగ్ చేయాలనుకున్నాడు. అందుకు చిత్ర యూనిట్ సభ్యులు మరియు దర్శకుడు రాజ్ కుమార్ హిరాని కూడా అంగీకరించలేదు. నార్మల్ గా నటిస్తే చాలు అంతగా అవసరం లేదు అన్నట్లుగా సూచించాడట.కాని అమీర్ ఖాన్ మాత్రం తాగి నటించాడట. రెండు పెగ్గులు తాగి ఆ తర్వాత ఆ సన్నివేశంలో అమీర్ ఖాన్ నటించాడట. ఆ సన్నివేశం చాలా బాగా పండింది. సినిమా ఎంతటి సక్సెస్ అయ్యిందో తెల్సిందే. దాదాపుగా 500 కోట్లకు పైగా వసూళ్లను అప్పట్లోనే ఈ సినిమా రాబట్టింది. ఇప్పటికి కూడా బుల్లి తెర మరియు ఓటీటీ వేదికగా ఈ సినిమాను జనాలు ఎంజాయ్ చేస్తున్నారు అంటే అది కేవలం అమీర్ ఖాన్ నటన ప్రతిభ అనడంలో సందేహం లేదు.

# రౌడీ స్టార్ 'లైగర్' తో పాటు మరో మూడు కూడా!



విజయ్ దేవరకొండ ప్రస్తుతం పూరి జగన్నాద్ దర్శకత్వంలో లైగర్ సినిమా లో నటిస్తున్నాడు. గత ఏడాది కాలంగా లైగర్ సినిమా కరోనా కారణంగా వాయిదా పడుతూ వస్తోంది. వచ్చే ఏడాది వరకు లైగర్ సినిమా వచ్చే దాఖలాలు కనిపించడం లేదు. పరిస్థితులు కాస్త కుదుట పడితే సినిమా రెగ్యులర్ షూటింగ్ ను పునః ప్రారంభించేందుకు పూరి వెయిట్ చేస్తున్నాడు. ఈ గ్యాప్ లో విజయ్ దేవరకొండ వరుసగా సినిమా లకు కమిట్ అవుతూనే ఉన్నాడు. లైగర్ సినిమా ప్రారంభం అయిన సమయంలోనే విజయ్ దేవరకొండ.. శివ నిర్వానల కాంబోలో సినిమా అధికారిక ప్రకటన వచ్చింది.అన్ని సవ్యంగా జరిగి ఉంటే టక్ జగదీష్ తర్వాత వెంటనే విజయ్ దేవరకొండతో శివ నిర్వాన సినిమా మొదలు పెట్టేవాడు. కాని షూటింగ్ లు అర్థాంతరంగా నిలిచి పోవడంతో ఇప్పటి వరకు శివ నిర్వాన మరియు విజయ్ దేవరకొండల మూవీ పట్టాలెక్కలేదు. కాస్త ఆలస్యంగా అయినా వీరి కాంబో మూవీ పట్టాలెక్కే అవకాశం ఉంది. ఇక విజయ్ దేవరకొండ మరియు సుకుమార్ల మూవీ కూడా అధికారిక ప్రకటన వచ్చింది. పుష్ప పార్ట్ 1 తర్వాత విజయ్ దేవరకొండతో సుకుమార్ మూవీ ఉంటుందనే వార్తలు వస్తున్నాయి.లైగర్.. శివ నిర్వాన మూవీ ఇంకా సుకుమార్ ల మూవీ తో పాటు మరో సినిమా కు కూడా విజయ్ దేవరకొండ ఓకే చెప్పాడనే వార్తలు వస్తున్నాయి. జెర్సీ సినిమా తో జాతీయ అవార్డును దక్కించుకున్న దర్శకుడు గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ దేవరకొండ మూవీ తెరకెక్కబోతుందట. ఇటీవలే గౌతమ్ తిన్ననూరి చెప్పిన కథకు విజయ్ ఓకే చెప్పాడని.. మొదటి మూడు సినిమాలు పూర్తి అయిన వెంటనే ఈ సినిమాను మొదలు పెట్టే అవకాశం ఉందంటున్నారు. వచ్చే ఏడాదిలో గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో విజయ్ దేవరకొండ మూవీ ఉంటుందని తెలుస్తోంది.

# ఆఫీస్ స్టాఫ్ తో క్యారమ్స్ ఆడుతున్న అల్లు వారబ్బాయి..!




యంగ్ హీరో అల్లు శిరీష్ సోషల్ మీడియాలో బాగా యాక్టీవ్ గా ఉంటారు. సినిమాలకు సంబంధించిన అప్డేట్స్ తోపాటుగా పర్సనల్ విషయాలను కూడా షేర్ చేస్తూ అభిమానులను ఉత్సాహపరుస్తుంటాడు. ఈ క్రమంలో తాజాగా తన ఆఫీస్ స్టాఫ్ తో కలిసి క్యారమ్స్ ఆడుతున్న ఫోటోని సోషల్ మీడియాలో పోస్ట్ చేసి అందరి హృదయాలను గెలుచుకున్నాడు.అల్లు శిరీష్ ప్రతి రోజు తన వర్క్ కంప్లీట్ అయిన తర్వాత ఏమి చేస్తాడనే విషయాన్ని శుక్రవారం ఇన్స్టాగ్రామ్ స్టోరీ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. తన ఆఫీస్ సిబ్బందితో కలిసి క్యారమ్ బోర్డ్ ఆడుతున్న ఫోటోని శిరీష్ షేర్ చేశారు. "పనులు పూర్తయిన తర్వాత నా ఆఫీస్ లో నేను ఇదే చేస్తాను" అని దీనికి క్యాప్షన్ పెట్టాడు. 'ఇది బెస్ట్ మల్టీప్లేయర్ గేమ్' అని రాసుకొచ్చాడు.ఇకపోతే అల్లు శిరీష్ ఇటీవలే "ప్రేమ కాదంట" అనే తన 6వ చిత్రాన్ని ప్రకటించారు. రాకేష్ శశి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్ గా నటిస్తోంది. ఇది లవ్ అండ్ లివింగ్ రిలేషన్ షిప్ నేపథ్యంలో రూపొందే న్యూ ఏజ్ రొమాంటిక్ ఎంటర్టైనర్ అని తెలుస్తోంది. ఇందులో శిరీష్ సిక్స్ ప్యాక్ బాడీతో కనిపించనున్నాడు. ఇప్పటికే విడుదలైన రొమాంటిక్ ప్రీ లుక్ పోస్టర్స్ - ఫస్ట్ లుక్ మంచి స్పందన తెచ్చుకున్నాయి. అల్లు అరవింద్ సమర్పణలో జీఏ2 పిక్చర్స్ బ్యానర్ పై బన్నీ వాస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com